



దీక్షలనుద్దేశించి మాట్లాడుతున్న సురేష్‌కుమార్

అంతా అంకెల గారడీ

మరో సారీ మొండిచేయి..! - కేంద్ర బడ్జెట్‌లో జిల్లాకు శూన్యం - వేతన జీవులకూ నిరాశే

కేంద్ర బడ్జెట్‌లో మరోసారి మొండిచేయి చూపించింది. రాష్ట్ర, జిల్లా ప్రాజెక్టుల ప్రస్తావన ఎక్కడా కనిపించలేదు. రైల్వే బడ్జెట్‌లోనూ జిల్లాకు కేటాయింపులు దక్కలేదు. చివరికి వేతన జీవులకూ నిరాశే మిగిలింది... అయితే పూర్తి బడ్జెట్ కాదు ఓటాన్ అకౌంట్ బడ్జెట్.... అంటే చచ్చిచెడి బిజెపి తిరిగి అధికారంలోకి వస్తే ఈబడ్జెట్ ఈ ఏడాది జులై వరకు కొనసాగుతుంది. తిరిగి ఏడాదికి సరిపడా బడ్జెట్ వస్తుంది. అయితే ఇందులో గతంలో చేసిన కొన్ని పనులు, రైతులు, పేదలు, మధ్య తరగతి ప్రజలు, యువత అని ప్రస్తావించారు. రైతులకు ఏడాదికి రూ.6 వేలు గతంలోచెప్పిందే తప్ప పెంచేది లేదని తేల్చారు. పేదలకు గృహవసతి, యువతకు ముద్రా రుణాలు అన్నారు. పెంచిన గ్యాస్ సిలిండదర్ ధర తగ్గిస్తామన లేదు. దేశంలో కేంద్ర ప్రభుత్వ శాఖలో 14 లక్షల ఉద్యోగ ఖాళీల భర్తీ గురించి ప్రస్తావించలేదు. నిత్యావసర సరుకుల ధరలు తగ్గిస్తామనలేదు. పదేళ్లలో చేసిన రూ.కోటికోట్ల అప్పుల గురించి ప్రస్తావించలేదు. రాష్ట్ర విభజన హామీలు, గ్రామీణ ఉపాధి గురించి ప్రస్తావనలేదు. అంతా అంకెల గారడిలా ఉంది. అని విశ్లేషకులు చెబుతున్నారు.

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మధ్యంతర బడ్జెట్ 2024-25ను పార్లమెంట్‌లో ప్రవేశపెట్టారు. ఆర్థిక సంవత్సరం 2025 మొత్తం వ్యయం రూ. 47.66 లక్షల కోట్లుగా ప్రభుత్వం అంచనా వేస్తోందన్నారు. రుణేతర ఆదాయం రూ.30.80 లక్షల కోట్లు ఉండొచ్చని, నికర రుణాలు రూ. 11.75 లక్షల కోట్లుగా ఉండొచ్చని ప్రభుత్వం అంచనా వేసింది. ఎంఎస్ఎంఇలకు ప్రోత్సాహకాలు, అద్దె వ్యవసాయ పనిముట్లు, ప్రకతి వ్యవసాయాన్ని ఉటంకించింది. ఫలితంగా ఉద్యోగులకు నిరాశే మిగిలింది. బడా పారిశ్రామిక వేత్తలకు లబ్ధి చేకూరేలా బడ్జెట్ ఉంది. గ్రామీణ పేదల ఊసే లేదు. గ్రామీణ ఉపాధి హామీ, గ్రామీణ పేద కార్మికులు, ఉద్యోగాలు, ద్రవ్యోల్బణం ఊసే లేదని కేంద్ర బడ్జెట్లో జిల్లాలోని ప్రాజెక్టుల ప్రస్తావనే కరువైంది. జిల్లాలోని పెండింగ్ రైల్వే ప్రాజెక్టుల కేటాయింపుల అతీ గతీ లేదు. రంగాల వారీగా పద్దులు ప్రకటించడం మినహా స్పష్టత కరువైంది. రాష్ట్ర విభజన జరిగిన ఏడేళ్ల గడిచిన నేపథ్యంలో వెనుకబడిన ప్రాంతాల అభివద్ధి నిధుల విడుదల జాడే కనిపించలేదు. కేంద్ర విద్యాసంస్థలకు నిధుల ప్రాస్తావనలేదు.

రైల్వేపై చిన్నచూపు..

రైల్వే ప్రాజెక్టులపై కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో చిన్నచూపు చూసింది.కొత్త రైళ్లు, కొత్త రైల్వే లైన్లకు ఒక్క పైసా కూడా కేటాయించలేదు. కర్నూలు సిటీ రైల్వే స్టేషన్ నుంచి విజయవాడ మీదుగా మచిలీపట్నం వరకూ రైలు ఉన్నప్పటికీ అది రెండు రోజులకు ఒకసారి నడుస్తోంది. దాన్ని రోజూ నడపాలన్న డిమాండ్ ప్రజల నుంచి వ్యక్తం అవుతోంది. కాచిగూడ నుంచి గుంటూరుకు నడిచే ఎక్స్‌ప్రెస్ రైలును విజయవాడ వరకూ పొడిగించాలన్న ప్రజల ఆకాంక్ష నెరవేరలేదు. కర్నూలు నుంచి నంద్యాలకు వెళ్లాలంటే డోన్ మీదుగా వెళ్లాల్సి వస్తుండటంతో సమయం ఎక్కువ పడుతోంది. కర్నూలు నుంచి ఓర్వకల్లు, పాణ్యం మీదుగా నంద్యాలకు కొత్తగా రైల్వే లైన్ వేస్తే ప్రయాణ సమయం తగ్గిపోనుంది. జిల్లాలోని పుణ్యక్షేత్రాలను కలిపేలా మంత్రాలయం - కర్నూలు - శ్రీశైలం కొత్త రైల్వే లైన్ ఏర్పాటు చేయాలన్న డిమాండ్ ఎన్నో ఏళ్లుగా ఉంది. అయితే బడ్జెట్‌లో వీటి ప్రస్తావన ఏ మాత్రం లేకుండా పోయింది.

కోచ్ ఫ్యాక్టరీకి శూన్యం..

కర్నూలు సమీపంలో ఏర్పాటు చేయనున్న రైల్వే కోచ్ తయారీ ఫ్యాక్టరీకి కేంద్ర బడ్జెట్‌లో కేటాయింపులు శూన్యమే. మహబూబ్‌నగర్ జిల్లా పరిధిలోని ఆలంపూర్ రోడ్లు, కర్నూలు జిల్లా పరిధిలోని ఇ.తాండ్రపాడు, పంచలింగాల పరిధిలో ఈ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. రూ.562 కోట్లతో 123 ఎకరాల్లో దాని ఏర్పాటు పనులను ప్రారంభించారు. అవసరమైన స్థాయిలో నిధులు కేటాయించకపోవడంతో ఈ రైల్వే కోచ్ ఫాక్టరీ పనులు ముందుకు సాగడం లేదు.

మరోసారి రాష్ట్రానికి, జిల్లాకు కేంద్రం మోసం

- సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయి



కేంద్ర బడ్జెట్ పదేళ్ల నుంచి పాడుతున్న పాటే పాడారని ఈ బడ్జెట్లో రాష్ట్రానికి, వెనుకబడిన ప్రాంతాలకు తీవ్ర అన్యాయం జరిగింది. ఇది దగాకోరు బడ్జెట్.మన రాష్ట్రానికి సంబంధించిన ప్రతిపాదనలో ఏమీ లేకపోవడం దుర్మార్గం. రాష్ట్రానికి ప్రత్యేక హోదా, విభజన హామీల అమలు, వెనకబడిన ప్రాంతాల అభివృద్ధి , కడప హుక్కు పరిశ్రమ ఏర్పాటు, విశాఖపట్నం ప్రైవేటీకరణ ఆపడం లాంటి ప్రతిపాదనలు లేకపోవడం బిజెపి నయవంచనకు నిదర్శనం. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మరోసారి ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు మోసం చేసింది. రాయలసీమ డిక్లరేషన్ గురించి పదేపదే పత్రికల్లో సొల్లు కబుర్లు చెబుతున్న బిజెపి నాయకులు ఈ బడ్జెట్ ప్రసంగం తర్వాతనైనా వాస్తవాలు చెప్పగలుగుతారా అని ప్రశ్నించారు. రూ.2 కోట్ల ఉద్యోగాలు ఇచ్చామని, మహిళల అభ్యున్నతిని కళ్లారా చూశామని చెప్పడం హాస్యాస్పదం. భారత్‌లో నిరుద్యోగం ఎన్నడూ లేని విధంగా పెరిగింది. పేదరికంలో దేశంలో ఏ మాత్రం తగ్గలేదని ప్రపంచ నివేదికలే చెపుతున్నాయి. ప్రత్యక్ష నగదు బదిలీ ద్వారా జన్ ధన్ ఖాతాలకు రూ.34 లక్షల కోట్లు బదిలీ చేశామని చెప్పడం విడ్డూరంగా ఉంది. అసలు బ్యాంకింగ్ ఖాతాల్లో దాని శాతమెంత..? ఇది విని మహిళాలోకం విస్తుపోతున్నది. కర్నూలు జిల్లా నుండి వివిధ ప్రాంతాలకు రైళ్లను అనుసంధానం చేయాలని కొత్త రైళ్లు వెయ్యాలని కర్నూలు జిల్లా ప్రజలు నగర ప్రజలు కోరుతున్నారు. ఈ బడ్జెట్‌లో వారికి నిరాశనే మిగిలింది. రాష్ట్ర ఎంపీలు బడ్జెట్లో సవరణ చేయడానికి ఒత్తిడి తేవాలి.



ఎపికి మొండిచేయి

- సిపిఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య.



కేంద్ర బడ్జెట్ ఎన్నికల ప్రసంగంలా సాగింది. ఈ బడ్జెట్లో ఆంధ్రప్రదేశ్‌కు మొండిచేయి చూపారు. బడ్జెట్ అంకెల గారడీగా ఉంది. పది సంవత్సరాల్లో చేయలేని అభివృద్ధి, 2042 నాటికి అభివృద్ధి చెందిన దేశాల్లో ఒకటిగా నిలుపుతామంటే ఎలా విశ్వసించాలి. ఎపికి ఇచ్చిన హామీలు అమలు చేసేందుకు కేంద్ర బడ్జెట్లో నిధులు కేటాయించి, వెనకబడ్డ రాయలసీమ అభివృద్ధి కోసం ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించాలి. కానీ కర్నూలు జిల్లాకు నిధులు కేటాయించకపోవడం బాధాకరం. బడ్జెట్‌ను సవరణ చేసి నిధులు కేటాయించినప్పుడే బిజెపిని ప్రజలు నమ్ముతారు. అలా చేయనప్పుడు విశ్వసించే ప్రసక్తే లేదు.

అనుకూల సమాచారంతో ఆర్థిక గణాంకాల ప్రదర్శన

- ఆచార్య మన్సూర్ రహమాన్, ఆర్థికవేత్త, మానవశక్తి పరిశోధన కేంద్రం, కర్నూలు



లోటు బడ్జెట్, మిగులు బడ్జెట్ గురించి మాత్రమే ఆర్థికవేత్తలకు తెలుసు అవాస్తవ గణాంకాలతో ప్రజలను మభ్యపెట్టే ఎన్నికల బడ్జెట్ మన దేశ నూతన ఆవిష్కరణ. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం నాటికి మొత్తం ప్రభుత్వ రుణాలు 172. 50 లక్షల కోట్లు. స్థూల జాతీయోత్పత్తిలో అవి 58 శాతం. అదేవిధంగా విదేశీ రుణాలు 18 శాతం. దేశం రుణ-ఉచ్చులో ఇరుక్కున్నట్లు చెప్పవచ్చు. బడ్జెట్లో చెప్పిన 'అమృతకాల్'లోని పంచసూత్రాలైన స్థిరమైన అభివృద్ధి, అవస్థాపన, సమ్మిళిత అభివృద్ధి, ఆరోగ్యం, వ్యవసాయం తదితర రంగాలకు కేటాయింపులు జరిగాయి. వాస్తవికాలైన ఆర్థిక అసమానతలు, పేదరికం, నిరుద్యోగిత, రుణగ్రస్తత, ద్రవ్యోల్బణం తదితర సమస్యలను కట్టడిచేసే ప్రయత్నం కనబడదు. రిజర్వు బ్యాంకు అఫ్ ఇండియా సర్వే ప్రకారం నెలకు రూ.10 వేల లోపు ఆదాయం పొందుతున్న వారు 50 శాతం. లక్ష పైన ఆదాయం పొందుతున్న వారు కేవలం 25 శాతం. ఆర్థికమంత్రి తమ ప్రసంగంలో ప్రజల సగటు ఆదాయం 50 శాతం పెరిగినట్లు పేర్కొనడం హాస్యాస్పదం. వేతన జీవులు ఆదయ పన్నుల స్లాబులో ఎంతో కొంత ఊరట లభిస్తుందని భావిస్తారు. ఎలాంటి ప్రస్తావన లేకుండానే సాగిపోయింది. ద్రవ్యలోటు జీడీపీలో 5.8 శాతంగా ఉండడం ఆందోళనకరం. ప్రజల వ్యయం 11 శాతం పెరిగిందని పేర్కొన్నారు. అది ప్రజల భౌతిక జీవన ప్రమాణాన్ని ఏ విధంగా ప్రభావితం చేస్తుందో తెలియదు. ఈ బడ్జెట్‌ను 'ప్రజా కేంద్రీకృత సమ్మిళిత అభివృద్ధి' సాధనకు చేసే కృషిగా పేర్కొన్నప్పటికీ ఇది ఒక అస్పష్టమయిన ఆర్థిక అంకెల గారిడి మాత్రమే.

వైసిపిని గద్దె దింపడానికి 'సిద్ధం'

- యుటిఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు సురేష్‌కుమార్
- రెండోరోజూ రిలే నిరాహార దీక్షలు

ప్రజాశక్తి - కర్నూలు అగ్రికల్చర్

మళ్లీ అధికారం కోసం కలలు కంటున్న పాలక పార్టీ వైసిపికి గుణపాఠం చెబుతామని, అధికారానికి 'సిద్ధం' అని మీరంటే గద్దెదింపడానికి తాము సిద్ధమని యుటిఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు కె.సురేష్ కుమార్ హెచ్చరించారు. శుక్రవారం కర్నూలు నగరంలోని ధర్నాచౌక్‌లో రెండోరోజూ యుటిఎఫ్ నిరాహార దీక్షలు కొనసాగించారు. యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు యుఆర్ఎ.రవికుమార్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన దీక్షలను సురేష్‌కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. చరిత్రని వెనక్కి తిప్పుతున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని కూలదోయడమే తమ పని అని తెలిపారు. సంక్షేమానికి పాటుపడని ఏ ప్రభుత్వాన్నైనా గద్దె దింపడం ఖాయమని హెచ్చరించారు. పాత పింఛను విధానానికి మద్దతు ఇవ్వని ప్రతినిధులను ఇంటికి పంపుతామని తెలిపారు. 'ఈ ప్రభుత్వంతో మనకు వైరుధ్యం కొనసాగుతోంది. ఉద్యమాల్లో మనమే ఉన్నాం. మనం తప్ప ఎవరూ చేయలేరనే స్థితికి వచ్చాం. మన పోరాటాల ద్వారానే మన డిమాండ్లను సాధించుకుంటాం' అని చెప్పారు. మెగా డిఎస్‌సి అని చెప్పి 6 వేల ఉద్యోగాలు ప్రకటించడమేంటని ప్రశ్నించారు. 40 వేల ఖాళీలుంటే 6 వేల పోస్టులు అని చెప్పడం నిరుద్యోగులను దగా చేయడం కాదా అని ప్రశ్నించారు. జిఒ 117 అమలు చేసినా 20 వేల ఖాళీలుంటాయని, కనీసం ఆ సంఖ్య కూడా డిఎస్‌సిలో వేయకుండా మోసగించారని విమర్శించారు. 'మనం ఉద్యమాన్ని ఆపకూడదు. మన సత్తా ఏమిటో చూపించాలి' అని కోరారు. రాజకీయ పార్టీలు ఒపిఎస్ పట్ల స్పష్టమైన వైఖరి ప్రదర్శించాలని తెలిపారు. అనంతరం యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి నవీన్ పాటి మాట్లాడారు. దీక్షలకు సంఘీభావంగా సాహితీ స్రవంతి రాష్ట్ర అధ్యక్షులు కెంగార మోహన్ కూర్చున్నారు. యుటిఎఫ్ ఉపాధ్యక్షులు హేమంత్ కుమార్, రాష్ట్ర కౌన్సిలర్ ఎల్లప్ప పాల్గొన్నారు. సాయంత్రం రిలే నిరాహార దీక్షలను ఎపి రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ప్రభాకర్ రెడ్డి నిమ్మరసం ఇచ్చి రెండోరోజు దీక్షను విరమింపజేశారు.



దీక్షలను విరమింపజేస్తున్న ప్రభాకర్‌రెడ్డి

సంక్షేమ పథకాలన్నీ ఇంటి వద్దకే

- వైఎస్ఆర్ ఆసరా మెగాచెక్కు పంపిణీ
- సిఎం చిత్రపటానికి పాలాభిషేకం

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

ప్రాంతాలకు, మతాలకు రాజకీయాలకు అతీతంగా అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను జగన్ ప్రభుత్వం ఇంటి వద్దకే చేరుస్తుందని కర్నూలు ఎమ్మెల్యే ఎంఏ.హఫీజ్‌ఖాన్, మేయర్ బివై రామయ్య అన్నారు. గురువారం కర్నూలు ఎగ్జిబిషన్ గ్రౌండ్లో నాలుగో విడత వైఎస్ఆర్ ఆసరా సంబరాలు కేదార్నాథ్ అధ్యక్షతన జరిగాయి. ఆసరా మెగాచెక్కును మహిళలకు అందజేశారు. వైఎస్.జగర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కేక్‌కట్‌చేసి సంబరాలు చేసుకున్నారు. కర్నూలు ఎమ్మెల్యే హఫీజ్‌ఖాన్ మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి మేము పాలకులం కాదు సేవకులమని చెప్పి తమకు ఓటు వేసినందుకు వారికి సేవ చేసే భాగ్యం కలిగిందని తెలిపారు. మహిళలు ఆర్థికంగా బలోపేతం చేసేందుకు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. మాటల మీద నిలబడే వ్యక్తి జగన్ అని, లంచాలు లేని ప్రభుత్వమని తెలిపారు. పేదల పిల్లలు కార్పొరేట్ విద్యను అందుకోలేరని భావించి ప్రభుత్వ పాఠశాలల్లో నాడు నేడు కింద పాఠశాలలను అందంగా తీర్చిదిద్ది ఆంగ్ల విద్యను అందిస్తున్నారని చెప్పారు. వైఎస్ఆర ఆసరా పథకం ద్వారా మహిళలకు చెప్పిన మాట ప్రకారం విడతల వారీగా డబ్బులను మంజూరు చేస్తూ వచ్చారని నేరుగా వారి ఖాతాల్లో వేస్తున్నారని తెలిపారు. మీఓటు హక్కు ద్వారా మళ్ళీ వైఎస్. జగన్‌ను ఆశీర్వదించాలని కోరారు. మేయర్ బివై రామయ్య మాట్లాడుతూ జగన్ పాదయాత్ర సందర్భంగా మహిళల అప్పులన్నీ తీరుస్తానని చెప్పిన మాట ప్రకారం అప్పులను తీరుస్తున్నారని చెప్పారు. వైఎస్ఆర్ ఆసరా పథకం ద్వారా నాలుగో విడత కూడా విడుదల చేశారన్నారు. అక్కాచెల్లెళ్ల ముఖాలలో ఆనందం చూడాలని భావించి వారి అకౌంట్లో డబ్బులు జమ చేయడం వల్ల వారి ముఖాలు కలకలలాడుతున్నాయని చెప్పారు. అదనపు కమిషనర్ పీవీ రామలింగేశ్వర్ మాట్లాడుతూ ప్రభుత్వం చెప్పిన మాట ప్రకారం వైఎస్ఆర్ ఆసరా కింద రూ.135 కోట్లు నాలుగు విడతల్లో అందించి మహిళల మనసును దోచారని అన్నారు. కార్పొరేటర్లు సత్యనారాయణమ్మ, ఫరాజ్ ఖాన్, ఏ. క్రాంతి కుమార్ , యూనిస్‌బాషా, షాష వలిలు మాట్లాడారు. మెప్మా పిడినాగ శివ లీల, టిపిఆర్ఒ వెంకట్ లక్ష్మి, సి ఎంఎం మురళి, సిఒలు, డిప్యూటీ మేయర్ లు సిద్ధారెడ్డి రేణుక, నాయకల్లు అరుణ, మైనారిటీ నాయకుడు అక్బర్ అలీ, కార్పొరేటర్లు, ఆర్పీలు, టిఎల్ఎఫ్, ఎస్ఎల్ఎఫ్, పొదుపు సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు. వైఎస్ఆర్ సంబరాలకు నాయకులు వస్తుంటే మహిళలు మీటింగ్ వినకుండా ఇండ్లకు వెళ్ళుతున్న మహిళలను నివారించి బయటికి వెళ్లకుండా గేట్లకు తాళాలు వేసి నిర్బంధించారు.



చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే, మేయర్, డిప్యూటీ మేయర్, నాయకులు

అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

కర్నూలు నగరంలో పలు వార్డుల్లో ఎమ్మెల్యే హఫీజ్ ఖాన్ తన అభివృద్ధి కార్యక్రమాలను మేయర్‌తో కలిసి బుధవారం ప్రారంభించారు. 47 వార్డులో డిప్యూటీ మేయర్ నాయకంటి అరుణతో కలిసి రూ.50 లక్షలు నిధులతో నెహ్రూ నగర్ లో మరో రూ.50 లక్షలతో శ్రీనివాస్ నగర్ లో నిర్మాణం చేపట్టిన డ్రైనేజీ కాల్వలను ఆయన ప్రారంభించారు. అదే వార్డులో రూ.10 లక్షల ఖర్చుతో నిర్మించిన చిన్న మురుగు కాలువలను, పురుషుల మరుగుదొడ్లను ఆయన ప్రారంభించారు. 17వ వార్డు పరిధిలో మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చిన్న వ్యాపారస్తుల వ్యాపార కేంద్ర సముదాయాలని ఆయన ప్రారంభించారు. వైసిపి నగర అధ్యక్షురాలు స్టాండింగ్ కమిటీ సభ్యులు సత్యనారాయణమ్మ సీనియర్ నాయకులు గడ్డం రామకృష్ణ, వైసిపి జిల్లా కార్యదర్శి రైల్వే ప్రసాద్, వార్డు ఇంచార్జ్ వెంకటరామిరెడ్డి, కన్వీనర్లు లక్ష్మన్న లాజరు భారతి సుధాకర్ పాల్గొన్నారు.

'కర్నూలు ఎంపీ టికెట్ బత్తినకు ఇవ్వాలి'

ప్రజాశక్తి-తుగ్గలి : కకర్నూలు పార్లమెంటు టిడిపి టికెట్ మాజీ జడ్పి చైర్మన్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి బత్తిన వెంకటరాముడు కు ఇవ్వాలని మాజీ ఎంపిపి కొమ్ము వెంకటేశ్వర్లు , రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడుకు గురువారం లేఖ రాశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ ఎంపిపి కొమ్ము వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాయలసీమ జిల్లాల్లో కురువలు ఎక్కువగా ఉన్నారని,అత్యధికంగా కర్నూలు పార్లమెంటు పరిధిలో కురువ కులస్తులు ఉన్నారని, అందువల్ల కురువ సామాజిక వర్గానికి చెందిన బత్తిన వెంకట్రాముడుకు ఇవ్వాలని కోరారు.



బంగారుపేట ప్రజల కష్టాలు తీరుస్తా : టి జి భరత్

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

బంగారుపేట నివాసులకు బంగారు భవిష్యత్తు అందించే బాధ్యత తాను తీసుకుంటానని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి టి జి భరత్ అన్నారు. నగరంలోని 13వ వార్డు బంగారుపేటకు చెందిన వైసిపి నాయకులు అంజి తన అనుచరులతో కలిసి టిజి భరత్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో జనసేన నేత ఆర్షద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా టిజి భరత్ మాట్లాడుతూ ఈ ఐదేళ్లలో ఏమిజరిగిందో యువకులు తెలుసుకుంటున్నారని చెప్పారు. ఈ ప్రభుత్వంలో నిత్యవసర సరుకుల ధరలు, కరెంటు చార్జీలు, పన్నులు పెరిగి ప్రజలపై భారం పెరిగిందన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం వస్తే ప్రజలపై భారం తగ్గుతుందన్నారు. ఇక కెసి కెనాల్‌పై ఉన్న బంగారుపేట వాసుల ఇళ్లను ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా కూల్చివేయడం దారుణమన్నారు. తాను గెలిస్తే బంగారుపేట ప్రజలకు న్యాయం చేస్తాననిహామీ ఇచ్చారు. పార్టీలో చేరిన వారిలో నాగరాజు, జోగి, మేఘ, ప్రసాద్, రవీంధర్, రాంబాబు, తదితరులు ఉన్నారు.

ఓటు హక్కు నమోదు చేసుకోవాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన

అర్హులు ఎవరైనా ఉంటే ఓటు కోసం ఇప్పుడు కూడా దరఖాస్తు చేసుకోవచ్చని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన రాజకీయ పార్టీ ప్రతినిధులకు సూచించారు. గురువారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఓటర్ల జాబితా, పోలింగ్ కేంద్రాల మౌలిక సదుపాయాలకు సంబంధించిన అంశాలపై వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఓటర్ల తుది జాబితా ఈ నెల 22న ప్రచురిస్తామన్నారు. జాబితాకు సంబంధించి వివిధ దినపత్రికల్లో వస్తున్న వ్యతిరేక వార్తల పై విచారణ చేసి తగిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. అవి కాకుండా ఇంకా ఏమైనా రాజకీయ పార్టీల దృష్టిలో ఉంటే ఇఆర్ఒలు లేదా తమ దృష్టికి తీసుకురావచ్చని రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచించారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఎన్నికలు జరగబోయే సంవత్సరంలో తుది ఓటర్ల జాబితా ప్రచురణ అయిన తరువాత సుమోటో డిలిషన్స్ చేయకూడదన్నారు. తుది ఓటర్ల ప్రచురణ జాబితాలో ఎలాంటి డిలిషన్స్ చేయాలన్న దానికి అనుమతి తప్పనిసరి అన్నారు. అదే విధంగా తుది ఓటర్ల జాబితా ప్రచురణ అయిననప్పటి నుంచి మార్పులు, చేర్పులు, తొలగింపులపై పూర్తి స్థాయి పర్యవేక్షణ ఉంటుందన్నారు. ఇంకా ఎవరైనా అర్హులైన ఓటర్లు ఉంటే దరఖాస్తు చేయించాలని కలెక్టర్ సూచించారు. పోలింగ్‌కేంద్రాలలో మౌలిక సదుపాయాలను చూశారా అని కలెక్టర్ ఆరా తీశారు. వారం లోపు అన్ని పోలింగ్ కేంద్రాలలో కనీస మౌలిక వసతులను కల్పించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఎక్కడైనా ర్యాంపు, టాయిలెట్స్ లేకపోతే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఇవిఎంలు, వివి ప్యాట్ల వినియోగంపై అవగాహన కల్పిస్తున్నామని, ఇందులో సెక్టోరల్ ఆఫీసర్స్, రాజకీయ పార్టీల ప్రతినిధులను కూడా భాగస్వాములను చేస్తామన్నారు. బిఎస్‌పి పార్టీ ప్రతినిధి అరుణ్ కుమార్, బిజెపి పార్టీ ప్రతినిధి సాయి ప్రదీప్, టిడిపి పార్టీ ప్రతినిధి ఎల్‌వి. ప్రసాద్, వైసిపి ప్రతినిధి కె.పుల్లారెడ్డి, ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ మురళీ తదితరులు పాల్గొన్నారు.

టెన్త్ ప్రతిభ ఎగ్జామ్స్ నిర్వహించిన ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి-మద్దికేర



మద్దికేర మండల కేంద్రం ఆదర్శ పాఠశాలలో ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు ప్రతిభ ఎక్జామ్‌ను నిర్వహించారు. ప్రతిభ మోడల్ ఎగ్జామ్‌కు 250 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి, రంగ స్వామి పాల్గొన్నారు. ఎంఇఒ రంగస్వామి మాట్లాడుతూ పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు మోడల్ టెస్ట్ ఎగ్జామ్ ద్వారా విద్యార్థులు భయాందోళనకు మానసికంగా ఒత్తిడికి గురి కాకుండా ఉపయోగపడుతుందని అన్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కడవల రవికుమార్ మాట్లాడుతూ 10వ తరగతి విద్యార్థులు భయాందోళనకు మానసిక ఒత్తిడికి గురికాకుండా ప్రతిభ ఎక్జామ్ ఉపయోగపడుతుందని అన్నారు. ప్రతిభ ఎగ్జామ్ ద్వారా పాలిసెట్ రాసే విద్యార్థులకు భవిష్యత్తులో ఉన్నత చదువుల్లో అవసరమని, సమయపాలన పాటించడంలో కూడా ఎగ్జామ్ దోహదపడుతుందని అన్నారు. ఎపి మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ సవిత, కెవిఆర్ గర్ల్స్ స్కూల్ ప్రధానోపాధ్యాయుడు దేవేంద్రప్ప , ఎం.అగ్రహారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం ఫరూక్, యుటిఎఫ్ మండల నాయకుడు విశ్వనాథ్, ఎస్ఎఫ్ఐ మాజీ నాయకుడు సునీల్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు రవికుమార్, మండల అధ్యక్షుడు వంశీ, బి.విక్రమ్, వి.వంశీ తదితరులు పాల్గొన్నారు.

టెన్త్ ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు

కర్నూలు కలెక్టరేట్ : వచ్చే నెలలో జరిగే ఇంటర్ టెన్త్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జవహర్ రెడ్డి ఆదేశించారు. గురువారం ఆయన అమరావతిలో నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. సృజన క్యాంపు కార్యాలయం నుండి, జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య కలెక్టరేట్ కార్యాలయం నుండి పాల్గొన్నారు. జిల్లా స్థాయి అధికారులు వీడియో లింకు ద్వారా పాల్గొన్నారు.

మెగా కాదు దగా డిఎస్‌సి

-పోస్టుల సంఖ్య పెంచి నోటిఫికేషన్ ఇవ్వాలి
-డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నగేష్



ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్ : అదిగో మెగా డిఎస్‌సి ఇదిగో మెగా డిఎస్‌సి అంటు ఊరించి నాలుగున్నర ఏళ్ల తర్వాత నిరుద్యోగుల చెవిలో పువ్వులు పెట్టిన ఘనత రాష్ట్ర ప్రభుత్వనికే దక్కిందని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నగేష్ ఒక ప్రకటనలో విమర్శించారు. డిఎస్‌సి పోస్టుల సంఖ్యను 25 వేలకు పెంచి నోటిఫికేషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. డిఎస్‌సి ప్రతిపాదనని మంత్రి మండలి తక్కువ పోస్టులతో, అప్రెంటిస్ విధానాన్ని ఆమోదించడంపై నిరుద్యోగులకు తీవ్రమైన నిరాశను మిగిల్చిందని తెలిపారు. నాలుగేళ్ల నుంచి ఊరిస్తూ కేవలం 6,100 పోస్టులను మాత్రమే భర్తీ చేస్తామని ప్రకటించడం సరికాదన్నారు. ఇప్పటికే మెగా డిఎస్‌సి కోసం డివైఎఫ్ఐ రాష్ట్ర వ్యాప్తంగా అనేక రూపాల్లో ఆందోళనలు నిర్వహించి చివరకు మంత్రి బొత్స ఇళ్ల ముట్టడి, ఛలో సీఎం క్యాంపు కార్యాలయం ముట్టడి, విజయవాడలో నిరాహారదీక్షలు చేపట్టామని తెలిపారు. ఈ సందర్భంగానే వందలాది మంది డివైఎఫ్ఐ నాయకులపై ప్రభుత్వం అక్రమ కేసులు బనాయించింది తప్ప మెగా డిఎస్‌సి ప్రకటించలేదని ఆవేదనను వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా రెండేళ్ల అప్రెంటీస్ విధానాన్ని తీసుకోరావడం ఎమిటని ప్రశ్నించారు. ఇది ఎప్పుడో రద్దు చేశారని, తిరిగి అప్రెంటీస్ విధానాన్ని తీసుకోరావడం సరికాదన్నారు. నాలుగేళ్లనుంచి 10 లక్షల మంది అభ్యర్థులు నోటిఫికేషన్ కోసం ఎదురు చూస్తున్నా రన్నారు. ప్రభుత్వం తక్షణమే మెగా డిఎస్‌సిని ప్రక టించాలని, ఇది దగా డిఎస్‌సి అని విమర్శించారు. మెగా డిఎస్‌సి కోసం ఆందోళనలు చేస్తామని తెలిపారు

మంచి సేవలు ఆదరణ పెంచుతాయి : ఎంపిడిఒ

ప్రజాశక్తి-సి బెళగల్

ఉద్యోగ బాధ్యతగా ప్రజలకు మంచి సేవలు అందిస్తే పెరిగే ఆదరణ అంతాఇంతకాదని ఎంపిడిఒ రాముడు పేర్కొన్నారు. గురువారం మండలంలోని సర్పంచులు మండల ఇంచార్జి ఎంపిడిఒ శ్రీనివాసులు ఇఒఆర్‌డి సందీప్‌ల సమక్షంలో బదిలీ అధికారి ఎంపిడిఒ రాముడుకు పరిషత్ కార్యాలయంలో ఘనసన్మానం నిర్వహించారు. ఎంపిడిఒ మాట్లాడుతూ అధికారుల మధ్య, ప్రజల మధ్య, నాయకుల మధ్య సఖ్యత ఉండాలని అప్పుడే శాశ్వత పనులు చేపట్టెందుకు దోహదపడుతుందని పేర్కొన్నారు.

హంద్రీ నదిలో గుర్రపుడెక్క తొలగింపు

ప్రజాశక్తి- కర్నూలు కార్పొరేషన్

కర్నూలు నగరంలో దోమల వృద్ధి నివారణకు హంద్రీ నదిలో చేపట్టిన గుఱ్ఱపు డెక్క తొలగింపు ఆపరేషన్స్ ను కమిషనర్ ఎ.భార్గవ్ తేజ, స్థానిక బుధవారపేట బ్రిడ్జ్ వద్ద పరిశీలించారు. ఈ పరిశీలనలో డిప్యూటీ కమిషనర్ ఇంచార్జ్ డాక్టర్ కె. విశ్వేశ్వర్ రెడ్డి , సెక్రెటరీ ఇన్‌ఛార్జి నాగరాజు , ఎంటమాలజిస్ట్ వేంకటేశులు పాల్గొన్నారు.



అంతర్ రాష్ట్ర దొంగలు అరెస్టు

- చోరీకి గురైన గుడిసె కృష్ణమ్మ కారు స్వాధీనం - సిఐ నాగరాజు

ప్రజాశక్తి - ఆదోని

అంతర్ రాష్ట్ర దొంగల ముఠాను అరెస్టు చేసినట్లు ఆదోని సిఐ నాగరాజు తెలిపారు. గత నెలలో చోరీకి గురైన టిడిపి మాజీ ఇన్‌ఛార్జీ గుడిసె కృష్ణమ్మ స్కార్పియో వాహనాన్ని వారి వద్ద నుంచి స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. గురువారం త్రీ టౌన్ పోలీసు స్టేషన్ వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. హర్యానా రాష్ట్రానికి చెందిన కొంతమంది దొంగలు, అనంతపురం జిల్లా హిందూపురం ప్రాంతానికి చెందిన మరో ఇద్దరితో కలిసి దొంగతనాలు చేస్తున్నట్లు తెలిపారు. హిందూపురానికి చెందిన ఫరూక్, అతని సోదరుడు అక్రమ్‌కు హర్యానా రాష్ట్రం నుహు, పల్వార్ జిల్లాలకు చెందిన కమల్ అలీ, మెవ్ అక్రమ్, ఆసిఫ్ మహ్మద్ ఆరిఫ్, ఇర్షాద్‌తో సంబంధాలు ఉన్నాయని చెప్పారు. వారు హిందూపురంలో ఒక మటన్ దుకాణం నడుపుతూ రోడ్డుపై ఉండే పశువులను, దూడలను దొంగతనం చేసి కబేలాలకు తరలించి అమ్మేవారని తెలిపారు. ఇప్పుడు కారు దొంగతనం చేశారన్నారు. జల్సాలకు అలవాటు పడిన వీరందరూ దొంగతనాలకు చేసేవారని తెలిపారు. రోడ్లపై, పొలాల్లో ఉండే దూడలను దొంగతనం చేసి వాహనంలో తరలించే వారని వివరించారు. ఇందులో భాగంగానే తరలించేందుకు ఒక వాహనం కావాలని పథకం ప్రకారం జనవరి 21న ఆదోనికి ఒక సఫారీ వాహనంలో వచ్చారని తెలిపారు. నాలుగో చక్రాల వాహనం కోసం వెతుకుతుండగా టిడిపి నేత గుడిసె కృష్ణమ్మ ఇంటి ముందు ఉన్న స్కార్పియో వాహనాన్ని దొంగతనం చేశారన్నారు. వారు తెచ్చుకున్న సఫారీ వాహనానికి, స్కార్పియోకు తాడు కట్టి ఊరు బయటకు తీసుకెళ్లి అక్కడ నుంచి హిందూపురానికి తరలించారని వివరించారు. ఎస్పీ ఆదేశాల మేరకు ఆదోని తాలూకా, టూ టౌన్, త్రీటౌన్ సిఐలు ప్రత్యేక బృందంగా ఏర్పడి గాలింపు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. జనవరి 31న అనంతపురం జిల్లా హిందూపురం వద్ద ఆటోనగర్‌లో నిందితులు వసీం అక్రమ్, కమల్ అలీ, మెవ్ అక్రమ్, ఆసిఫ్‌ను అరెస్టు చేసినట్లు చెప్పారు. మరో ముగ్గురు ఎస్ఎం.ఫరూఖ్, మహ్మద్ ఆరిఫ్, ఇర్షాద్‌లు పరారీలో ఉన్నారని వివరించారు. అలాగే వారి వద్ద నుంచి టిడిపి నేత కృష్ణమ్మ వాహనం, దొంగతనానికి వినియోగించిన సఫారీ వాహనాన్ని సైతం స్వాధీనం చేసుకుని నిందితులను రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.



నిందితులను చూపుతున్న పోలీసులు

హామీ మేరకు డిగ్రీ కళాశాల తెచ్చాం

- ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి

- ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభం

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం ఆదోని నియోజకవర్గంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంజూరు చేయించి తీసుకొచ్చామని ఎమ్మెల్యే వై.సాయి ప్రసాద్ రెడ్డి, ఎమ్మెల్సీ డాక్టర్ మధుసూదన్ తెలిపారు. గురువారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కంప్యూటర్ ల్యాబ్‌ను వారు ప్రారంభించి మాట్లాడారు. పశ్చిమ ప్రాంతంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇక్కడ విద్యార్థులకు ఎంతో అవసరమని తెలిపారు. కళాశాలను కాపాడుకొని భవిష్యత్తులో మరిన్ని గ్రూపులు పెంచేందుకు చొరవ చూపుదామని చెప్పారు. తమ వంతుగా ఏ విధమైన సహకారమైనా అందించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ప్రిన్సిపల్ శివరామిరెడ్డి, వార్డు కౌన్సిలర్ సందీప్ రెడ్డి, వైసిపి నాయకులు చంద్రకాంత్ రెడ్డి పాల్గొన్నారు.



కంప్యూటర్ ల్యాబ్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి

బీసీలకు ప్రాధాన్యత ఇవ్వని వైసిపి

- టిడిపి ఇన్‌ఛార్జీ కోట్ల సుజాతమ్మ

ప్రజాశక్తి - హాలహర్వి

రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వం బీసీలకు ప్రాధాన్యత ఇవ్వలేదని టిడిపి ఇన్‌ఛార్జీ కోట్ల సుజాతమ్మ తెలిపారు. గురువారం మండలం లోని గూళ్యం గ్రామంలో 'జయహో బీసీ' నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. జగన్ రెడ్డి ప్రభుత్వంలో అందరికీ అన్యాయమే జరిగిందని తెలిపారు. చంద్రబాబు హయాంలోనే బీసీలకు న్యాయం చేకూరిందని చెప్పారు. బీసీలందరూ చంద్రబాబు వెంటే ఉన్నారని, అందరూ ఏకమై చంద్రబాబును ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. టిడిపి ఆలూరు కన్వీనర్ అశోక్ కుమార్, హాలహర్వి మండల కన్వీనర్ సుధాకర్, రాజన్న స్వామి, రఘు ప్రసాద్ రెడ్డి, పాల్ రెడ్డి, కుమార్, సర్పంచి మల్లికార్జున, జనసేన నాయకులు పవన్ కుమార్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కోట్ల సుజాతమ్మ

ప్రతి ఉద్యోగికీ విరమణ సహజమే

- డిఎల్‌డిఒ నాగేశ్వరరావు, ఎంపిడిఒ గీతావాణి



విరమణ పొందిన ఎంఇఒ శివరాములును సన్మానిస్తున్న అధికారులు

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

ప్రతి ప్రభుత్వ ఉద్యోగికీ బదిలీలు, విరమణ సహజమని డిఎల్‌డిఒ నాగేశ్వరరావు, ఎంపిడిఒ గీతావాణి తెలిపారు. గత 12 ఏళ్లుగా ఎంఇఒగా సేవలు అందించి విరమణ పొందిన శివరాములును గురువారం మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశపు భవనంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ప్రతి ఉద్యోగికీ విరమణ సహజమని తెలిపారు. అక్షరాలు అందరికీ అందాలని తపించి పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో వివిధ పాఠశాలలను పవిత్రంగా తీర్చిదిద్ది ఉపాధ్యాయులు, విద్యార్థులకు దిక్సూచిగా శివరాములు నిలబడ్డారని కొనియారు. విధి నిర్వహణ పట్ల అంకితభావం ప్రదర్శించి తోటి ఉద్యోగులతో స్థిర కాలంగా సేవలు అందించి విరమణ పొందుతున్న శివరాములు సేవలు మరువలేవని తెలిపారు. అనంతరం శివరాములు దంపతులను ఘనంగా సన్మానించారు. పంచాయతీరాజ్ డిఇ ఖాదర్ బాష, ఎఇ మాలిక్, ఎఒ శేఖర్, సీనియర్ అసిస్టెంట్ వీరభద్రప్ప, ఇన్‌ఛార్జీ ఇఒఆర్‌డి నాగరాజ్, పంచాయతీ కార్యదర్శులు చంద్రశేఖర్, నాగరాజ్, కృష్ణ, విశ్రాంత ఉపాధ్యాయులు రఘురామ్, వైసిపి నాయకులు బడాయి పంపాపతి, సాదాపురం మురళీ పాల్గొన్నారు.

శ్రీకాంత్ రెడ్డికి త్రుటిలో తప్పిన ప్రమాదం

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

ఆదోని ప్రముఖ పారిశ్రామికవేత్త, టిడిపి నాయకులు ఎసి.శ్రీకాంత్ రెడ్డి ప్రయాణిస్తున్న కారుకు త్రుటిలో పెను ప్రమాదం తప్పింది. ఎవరికీ పెద్ద గాయాలు తగలలేదు. గురువారం ఆయన హైదరాబాదుకు వెళ్తుండగా శంషాబాద్ సమీపంలో డ్రైవర్ నిర్లక్ష్యంతో కారు అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టింది. కారు ముందు భాగం పూర్తిగా ధ్వంసమైనట్లు బంధువులు తెలిపారు. ఎలాంటి ప్రమాదమూ జరగలేదని పేర్కొన్నారు. అభిమానులు ఎలాంటి ఆందోళనా చెందాల్సిన అవసరం లేదని ఎసి.శ్రీకాంత్ రెడ్డి తెలిపారు.



పూజలో పాల్గొన్న తిక్కారెడ్డి

దుద్దిలో తిక్కారెడ్డి పూజలు

ప్రజాశక్తి - కోసిగి

మండలంలోని దుద్ది గ్రామంలో వెలసిన శ్రీరామలింగేశ్వర స్వామి 7వ వార్షికోత్సవంలో టిడిపి ఇన్‌ఛార్జీ పాలకుర్తి తిక్కారెడ్డి పూజలు నిర్వహించారు. గురువారం తిక్కారెడ్డికి, ఆదోని మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడుకు ఆలయ కుటుంబ సభ్యులు గుడిసె రామలింగప్ప, ఫుడ్ కమిషన్ మాజీ సభ్యులు గుడిసె కృష్ణమ్మ, మండల కన్వీనర్ జ్ఞానేష్ స్వాగతం పలికారు. అనంతరం శాలువా, పూలమాలతో సన్మానించి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా తిక్కారెడ్డి మాట్లాడారు. రానున్న ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి రావాలని, మంత్రాలయం నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు.

ఎంపిటిసి మల్లికార్జున మృతి బాధాకరం

- వైసిపి మండల ఇన్‌ఛార్జీ మురళీ మోహన్ రెడ్డి

ప్రజాశక్తి - కోసిగి

మండలంలోని వందగల్లు ఎంపిటిసి మాలదాసరి మల్లికార్జున (32) రోడ్డు ప్రమాదానికి గురై మృతి చెందడం బాధాకరమని వైసిపి మండల ఇన్‌ఛార్జీ పి.మురళీ మోహన్ రెడ్డి తెలిపారు. ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు గురువారం ఎంపిటిసి మల్లికార్జున మృతదేహానికి మురళీ మోహన్ రెడ్డి, ఎంపిపి ఈరన్న పూలమాలలు వేసి నివాళులర్పించారు. మల్లికార్జున కుటుంబానికి రాంపురం రెడ్డి సోదరులు ఎల్లప్పుడూ అండగా నిలుస్తారని హామీ ఇస్తూ, కుటుంబ సభ్యులను మురళీ రెడ్డి ఓదార్చారు. అనంతరం తక్షణ సహాయం కింద రూ.10 వేలను బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. సర్పంచి కాల్వ లక్ష్మయ్య, జడ్ల అంజినయ్య, ఎన్.నరసింహులు, ఈరన్న నివాళులర్పించారు.



నివాళులర్పిస్తున్న మురళీమోహన్ రెడ్డి



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న సిబ్బంది

సచివాలయ పనితీరుపై అవగాహన

ప్రభుత్వం - ఆస్పరి


ఆస్పరి జిల్లా పరిషత్ పాఠశాలలోని 9, 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఒకేషనల్ ఎడ్యుకేషనల్‌లో భాగంగా ఇండస్ట్రియల్ ఫీల్డ్ విజిట్ కార్యక్రమాన్ని వృత్తి విద్య ఉపాధ్యాయులు రాజు, శివకుమార్ నిర్వహించారు. గురువారం స్థానిక గ్రామ సచివాలయానికి వెళ్లి విద్యార్థులకు పని తీరును, సచివాలయం ప్రయోజనాలను సిబ్బంది అవగాహన కల్పించారు. రాబోయే పబ్లిక్ పరీక్షల్లో విద్యార్థులు మంచి మార్కులు సాధించాలని సూచించారు. బాగా చదవడం ద్వారా ఉన్నత ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. ప్రధానోపాధ్యాయులు విజయ కుమారి, ఉపాధ్యాయులు పరమేశప్ప, ఆనంద్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే బాలనాగిరెడ్డిని గెలిపించండి...

- టిటిడి పాలకమండలి సభ్యులు సీతారామిరెడ్డి

ప్రజాశక్తి - మంత్రాలయం

అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉండే ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డిని మరో ఆదరించి గెలిపించాలని టిటిడి పాలకమండలి సభ్యులు వై.సీతారామిరెడ్డి కోరారు. గురువారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సమీపంలో మడివాల మాచిదేవ జయంతి వేడుకలు నిర్వహించారు. వైసిపి మండల అధ్యక్షులు జి.భీమిరెడ్డి, పెట్రోలు బంక్ శీను, సర్పంచి తెల్లబండ్ల భీమయ్యతో కలిసి సీతారామిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా రజకులు పెద్ద ఎత్తున బాణసంచా పేల్చి, భాజాభజంత్రీల మధ్య ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం మడివాల మాచిదేవ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కొన్ని సంవత్సరాలుగా రజకులందరూ తమతో పాటు ఉండడం అభినందనీయమని కొనియాడారు. భవిష్యత్తులో రజకులకు ఎలాంటి అవసరమొచ్చినా ఎల్లప్పుడూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అనంతరం సీతారామిరెడ్డి, నాయకులకు పూలమాలలు వేసి, శాలువాలు కప్పి సన్మానించారు. అనంతరం మడివాల మాచిదేవ చిత్రపటాన్ని ప్రత్యేక వాహనంలో కొలువుంచి రాఘవేంద్ర సర్కిల్ మీదుగా ఊరేగించారు. ఎస్ఐ వేణు గోపాల్ రాజ్, ఎంఇఒ రాఘన్న, వ్యవసాయ సలహా మండలి సభ్యులు మల్లికార్జున, వైస్ ఎంపిపి పులికుక్క రాఘవేంద్ర, ఉప సర్పంచి హోటల్ పరమేష్ స్వామి, ఎంపిటిసి వెంకటేష్ శెట్టి పాల్గొన్నారు.



వేడుకల్లో మాట్లాడుతున్న సీతారామిరెడ్డి

అంగన్వాడీ పోస్టులకు దరఖాస్తు చేసుకోండి

- ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ప్రసూన

ప్రజాశక్తి - చిప్పగిరి



మండలంలో అంగన్వాడీ కార్యకర్త పోస్టు-1, ఆయా పోస్టు-1 ఖాళీగా ఉన్నాయని, అర్హత ఉన్న వారు దరఖాస్తు చేసుకోవాలని చిప్పగిరి ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ప్రసూన తెలిపారు. గురువారం ఆమె మాట్లాడారు. మండలంలోని గుమ్మనూరు గ్రామంలో అంగన్వాడీ కార్యకర్త పోస్టుకు ఓసీకి చెందిన మహిళ దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. అలాగే కుందనగుర్తి గ్రామంలో 1వ అంగన్వాడీ కేంద్రంలో ఆయా పోస్టుకు ఓసీ మహిళ దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. కార్యకర్తకు పదో తరగతి పాసై ఉండాలన్నారు. ఆయా పోస్టుకు 7వ తరగతి పాసై ఉండాలన్నారు. 21 ఏళ్ల వయస్సు నిండి 35 ఏళ్లలోపు ఉండాలన్నారు. వివరాలకు ఆలూరు సిడిపిఒ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

అంగన్వాడీ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి ఆదోని

ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆదోని అర్బన్ పరిధిలో ఖాళీగా ఉన్న 12 అంగన్వాడీ పోస్టులకు మహిళా అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు అధికారి ఉమా మహేశ్వరి గురువారం తెలిపారు. పట్టణంలోని హవన్న పేట సెంటర్-1లో ఇడబ్ల్యుఎస్‌కు, బోయగేరి సెంటర్-2లో ఓసీకి, నిజాముద్దీన్ కాలనీ సెంటర్-1లో ఓసీకి, హవన్నపేట సెంటర్-2 ఓసీ ఖాళీగా ఉన్నాయని తెలిపారు. సుల్తాన్‌పురం ఓసీ, పాండవగల్లు బీసీ'ఎ', కుప్పగల్ సెంటర్-3లో ఓసీ, పెద్దతుంబళం సెంటర్-3లో ఇడబ్ల్యుఎస్, మదిరె సెంటర్-2లో ఎస్టీ, పెద్దహరివాణం సెంటర్-8లో ఓసీ, సాదాపురం సెంటర్-2లో బీసీ'బి', ఆరేకల్ సెంటర్-2లో ఓసీకి కేటాయించినట్లు పేర్కొన్నారు. 10వ తరగతి ఉత్తీర్ణులై జులై 1, 2023 నాటికి 21 ఏళ్లు నిండి 35 ఏళ్లలోపు వయస్సు కలవారు అర్హులన్నారు. ఎస్సీ, ఎస్టీలో 21 ఏళ్లు నిండిన వారు లేకపోతే 18 ఏళ్లు నిండిన వారిని పరిగణనలోకి తీసుకుంటామన్నారు. దరఖాస్తులను సిడిపిఒ కార్యాలయంలో ఈనెల 7న సాయంత్రం 5 గంటల్లోపు సమర్పించాలన్నారు. అదనపు సమాచారం కోసం సిడిపిఒ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

వైద్య శిబిరానికి విశేష స్పందన

- ఆరోగ్యం ఎంతో విలువైనది

- సిపిఎం సీనియర్ నాయకులు మల్లయ్య

ప్రజాశక్తి - కౌతాళం

కౌతాళంలో సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఓమ్ని హాస్పిటల్ వారి సౌజన్యంతో స్థానిక సిపిఎం కార్యాలయంలో గురువారం వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ గుండె వైద్య నిపుణులు డాక్టర్ హిందూ ప్రకాష్ రెడ్డి, శస్త్ర చికిత్స వైద్య నిపుణులు అఖిల రానా మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆర్ఎంపిలు, మామూలు చదివిన వారు కూడా డాక్టర్‌గా చెలామని అవుతూ, అన్ని జబ్బులకు ట్రీట్‌మెంట్ చేస్తున్నారని తెలిపారు. కొన్ని సందర్భాల్లో ప్రాణాపాయం కూడా ఏర్పడుతోందని చెప్పారు. పెద్ద జబ్బులు ఉన్న వారు స్పెషలిస్టు డాక్టర్లను సంప్రదించడం మంచిదని సూచించారు. అనంతరం సిపిఎం సీనియర్ నాయకులు కె.మల్లయ్య మాట్లాడారు. సిపిఎం ప్రజా పోరాటాలే కాకుండా ప్రజల ఆరోగ్యం కోసం కృషి చేస్తోందని, మనిషికి ఆరోగ్యం మహాభాగ్యమని పేర్కొన్నారు. తినడానికి సరైన తిండి లేని సమయంలో పెద్ద జబ్బులు వస్తే ఆర్థిక స్తోమత లేని పేదలకు ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు చాలా ఉపయోగపడతాయని తెలిపారు. 112 మంది వైద్య పరీక్షలు చేయించుకున్నట్లు చెప్పారు. గుండె వ్యాధిగ్రస్తులు 18 మంది హాజరై పరీక్షలు చేయించుకున్నట్లు తెలిపారు. ఈసీజీ, బీపీ, షుగర్ పరీక్షలు చేసినట్లు చెప్పారు. ఎఎన్ఎంలు కరీముల్లా, అంజలి, బేబీ పాల్గొన్నారు.



పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

రజతోత్సవ సభను జయప్రదం చేయండి

- డిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి గోట్ల చంద్రశేఖర్

ప్రజాశక్తి - మంత్రాలయం

డిటిఎఫ్ రజతోత్సవ సభను జయప్రదం చేయాలని డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి గోట్ల చంద్రశేఖర్ కోరారు. గురువారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో గోడపత్రికను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈనెల 10, 11న విశాఖపట్నంలో జరిగే డిటిఎఫ్ రజతోత్సవ సభను విజయవంతం చేసేందుకు కృషి చేయాలని కోరారు. విద్య, వ్యాపారీకరణకు, కార్పొరేటీకరణకు వ్యతిరేకంగా సామాజిక, ఆర్థిక రంగాల్లో స్వావలంబన, సాధికారత సాధనే లక్ష్యంగా డిటిఎఫ్ ఆవిర్భవించిందని తెలిపారు. జిఒ 3 స్ఫూర్తికి తూట్లు పొడుస్తూ.. ఆదివాసీ ఉపాధ్యాయులకు దక్కాల్సిన ఉద్యోగోన్నతులను ప్రభుత్వం నిరాకరించిందని చెప్పారు. అలాంటి పరిస్థితుల్లో డిటిఎఫ్ ముందుండి పోరాడి ఆదివాసీ ఉపాధ్యాయులకు ఉద్యోగోన్నతులు కల్పించడంలో విజయం సాధించిందన్నారు. డిటిఎఫ్ జిల్లా కార్యదర్శులు శివశంకర్, రామన్న, శ్రీనివాసులు, ప్రధానోపాధ్యాయులు అంపయ్య, డిటిఎఫ్ సభ్యులు ఈరన్న, హరి, రామకృష్ణ పాల్గొన్నారు.

మెగా డీఎస్సీ ఇస్తామని చెప్పి జగన్ దగా

- తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి పాలకుర్తి దివాకర్ రెడ్డి

ప్రజాశక్తి - కోసిగి

మెగా డీఎస్సీ ఇస్తామని చెప్పి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దగా చేశారని, ఇప్పుడు ఎన్నికలు ఉన్నందువల్ల డీఎస్సీ అని చెప్పి మళ్లీ నిరుద్యోగులను మోసం చేస్తున్నారని తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి పాలకుర్తి దివాకర్ రెడ్డి విమర్శించారు. గురువారం ఆయన మాట్లాడారు. 2019 ఎన్నికలకు వెళ్లే ముందు రాష్ట్రంలో మెగా డీఎస్సీ ప్రకటిస్తామని చెప్పి కేవలం 6100 పోస్టులకు మాత్రమే నోటిఫికేషన్ ఇవ్వడం ఏమిటని ప్రశ్నించారు. వచ్చే ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డికి నిరుద్యోగులు ఓటుతో బుద్ధి చెబుతారని తెలిపారు.



మాట్లాడుతున్న దివాకర్ రెడ్డి

కోసిగి : ఎన్నికల ముందు మెగా డీఎస్సీ ఇస్తామని చెప్పి ఐదేళ్లుగా నిరుద్యోగులను ఊరించి మెగా మోసం చేశారని, అప్రెంటీస్ విధానాన్ని తీసుకొచ్చి నిరుద్యోగులను నిలువునా మోసం చేశారని ఎఐవైఎఫ్ తాలూకా కార్యదర్శి ఎం.రాజు విమర్శించారు. కోసిగిలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. నాణ్యమైన విద్య, ఉన్నత విద్య ప్రతి ఒక్కరికీ అందాలని పదేపదే చెబుతున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విద్యార్థులకు పాఠాలు చెప్పే ఉపాధ్యాయ ఉద్యోగాలే భర్తీ చేయలేదన్నారు. మెగా మోసం చేసిన జగన్ ప్రభుత్వాన్ని నిరుద్యోగులే కూల్చుతారని హెచ్చరించారు. మెగా డీఎస్సీ ఇవ్వకపోతే మెగా ఓటమి తప్పదన్నారు. ఎఐవైఎఫ్ నాయకులు రాజు, సుమంత్, జీవన్, ఎఐఎస్ఎఫ్ తాలూకా అధ్యక్షులు వీరేష్ పాల్గొన్నారు.

రాష్ట్రానికి ద్రోహం చేసిన వైసిపి, టిడిపి

- కాంగ్రెస్ ఇన్‌ఛార్జీ నీలకంఠప్ప

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

రాష్ట్రానికి టిడిపి, వైసిపిలు తీరని ద్రోహం చేశాయని, అభివృద్ధిలో వెనుకకు నెట్టేశాయని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌ఛార్జీ నీలకంఠప్ప, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు దిలీప్ ఢోకా విమర్శించారు. గురువారం జగన్మోహన్ రెడ్డి వీరాభిమాని, వైసిపి నాయకుడు, ఇంద్రనగర్ నివాసి హనుమంతు నీలకంఠప్ప, దిలీప్ ఢోకా ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా నీలకంఠప్ప, దిలీప్ ఢోకా మాట్లాడారు. జనసేనకు కానీ, టిడిపికి కానీ, వైసిపికి కానీ ఓటు వేస్తే అది బిజెపికి వేసినట్లేనని తెలిపారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వకుండా బిజెపి నమ్మకద్రోహం చేసిందని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకొచ్చేలా అందరూ కృషి చేయాలని కోరారు. అనంతరం హనుమంతు మాట్లాడారు. వందేళ్ల కాంగ్రెస్ పార్టీ దేశానికి ఎన్నో సేవలు అందించిందని, రాష్ట్రంలో కాంగ్రెస్ పుంజుకుంటున్న తరుణంలో షర్మిలమ్మ పార్టీలోకి చేరడంతో చాలామంది కాంగ్రెస్‌లోకి ఆకర్షితులవుతున్నారని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌కు సైనికులుగా మారి పార్టీ అధికారంలో వచ్చేందుకు కృషి చేస్తామని చెప్పారు. యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుతీ రావు, పార్టీ సీనియర్ నాయకులు సాయినాథ్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు దేవిశెట్టి వీరేష్, ఎస్టీ సెల్ పట్టణ అధ్యక్షులు సుంకన్న, యువ నాయకులు శ్రీనిత్, మద్దిలేటి, రామన్న యాదవ్, ఫరూక్ అహ్మద్ పాల్గొన్నారు.




పార్టీలోకి ఆహ్వానం పలుకుతున్న కాంగ్రెస్ నాయకులు





మల్లన్నను దర్శించుకున్న నారా లోకేష్, బ్రాహ్మణి, దేవాంశ్, శ్రీశైలం మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి దంపతులు

అంతా అంకెల గారడీ...



మరో సారి మొండిచేయి..! - కేంద్ర బడ్జెట్‌లో జిల్లాకు శూన్యం - వేతన జీవులకూ నిరాశే

కేంద్ర బడ్జెట్‌లో మరోసారి మొండిచేయి చూపించింది. రాష్ట్ర, జిల్లా ప్రాజెక్టుల ప్రస్తావన ఎక్కడా కనిపించలేదు. రైల్వే బడ్జెట్‌లోనూ జిల్లాకు కేటాయింపులు దక్కలేదు. చివరికి వేతన జీవులకూ నిరాశే మిగిలింది... అయితే పూర్తి బడ్జెట్ కాదు ఓటాన్ అకౌంట్ బడ్జెట్.... అంటే చచ్చిచెడి బిజెపి తిరిగి అధికారంలోకి వస్తే ఈబడ్జెట్ ఈ ఏడాది జులై వరకు కొనసాగుతుంది. తిరిగి ఏడాదికి సరిపడా బడ్జెట్ వస్తుంది. అయితే ఇందులో గతంలో చేసిన కొన్ని పనులు, రైతులు, పేదలు, మధ్య తరగతి ప్రజలు, యువత అని ప్రస్తావించారు. రైతులకు ఏడాదికి రూ.6 వేలు గతంలోచెప్పిందే తప్ప పెంచేది లేదని తేల్చారు. పేదలకు గృహవసతి, యువతకు ముద్రా రుణాలు అన్నారు. పెంచిన గ్యాస్ సిలిండదర్ ధర తగ్గిస్తామన లేదు. దేశంలో కేంద్ర ప్రభుత్వ శాఖలో 14 లక్షల ఉద్యోగ ఖాళీల భర్తీ గురించి ప్రస్తావించలేదు. నిత్యావసర సరుకుల ధరలు తగ్గిస్తామనలేదు. పదేళ్లలో చేసిన రూ.కోటికోట్ల అప్పుల గురించి ప్రస్తావించలేదు. రాష్ట్ర విభజన హామీలు, గ్రామీణ ఉపాధి గురించి ప్రస్తావనలేదు. అంతా అంకెల గారడిలా ఉంది. అని విశ్లేషకులు చెబుతున్నారు.

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మధ్యంతర బడ్జెట్ 2024-25ను పార్లమెంట్‌లో ప్రవేశపెట్టారు. ఆర్థిక సంవత్సరం 2025 మొత్తం వ్యయం రూ. 47.66 లక్షల కోట్లుగా ప్రభుత్వం అంచనా వేస్తోందన్నారు. రుణేతర ఆదాయం రూ.30.80 లక్షల కోట్లు ఉండొచ్చని, నికర రుణాలు రూ. 11.75 లక్షల కోట్లుగా ఉండొచ్చని ప్రభుత్వం అంచనా వేసింది. ఎంఎస్‌ఎంఇలకు ప్రోత్సాహకాలు, అద్దె వ్యవసాయ పనిముట్ల, ప్రకతి వ్యవసాయాన్ని ఉటంకించింది. ఫలితంగా ఉద్యోగులకు నిరాశే మిగిలింది. బడా పారిశ్రామిక వేత్తలకు లబ్ధి చేకూరేలా బడ్జెట్ ఉంది. గ్రామీణ పేదల ఊసే లేదు. గ్రామీణ ఉపాధి హామీ, గ్రామీణ పేద కార్మికులు, ఉద్యోగాలు, ద్రవ్యోల్బణం ఊసే లేదని కేంద్ర బడ్జెట్లో జిల్లాలోని ప్రాజెక్టుల ప్రస్తావనే కరువైంది. జిల్లాలోని పెండింగ్ రైల్వే ప్రాజెక్టుల కేటాయింపుల అతీ గతీ లేదు. రంగాల వారీగా పద్దులు ప్రకటించడం మినహా స్పష్టత కరువైంది. రాష్ట్ర విభజన జరిగిన ఏడేళ్ల గడిచిన నేపథ్యంలో వెనుకబడిన ప్రాంతాల అభివద్ధి నిధుల విడుదల జాడే కనిపించలేదు. కేంద్ర విద్యాసంస్థలకు నిధుల ప్రాస్తావనలేదు.

రైల్వేపై చిన్నచూపు..

రైల్వే ప్రాజెక్టులపై కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో చిన్నచూపు చూసింది.కొత్త రైళ్లు, కొత్త రైల్వే లైన్లకు ఒక్క పైసా కూడా కేటాయించలేదు. కర్నూలు సిటీ రైల్వే స్టేషన్ నుంచి విజయవాడ మీదుగా మచిలీపట్నం వరకూ రైలు ఉన్నప్పటికీ అది రెండు రోజులకు ఒకసారి నడుస్తోంది. దాన్ని రోజూ నడపాలన్న డిమాండ్ ప్రజల నుంచి వ్యక్తం అవుతోంది. కాచిగూడ నుంచి గుంటూరుకు నడిచే ఎక్స్‌ప్రెస్ రైలును విజయవాడ వరకూ పొడిగించాలన్న ప్రజల ఆకాంక్ష నెరవేరలేదు. కర్నూలు నుంచి నంద్యాలకు వెళ్లాలంటే డోన్ మీదుగా వెళ్లాల్సి వస్తుండటంతో సమయం ఎక్కువ పడుతోంది. కర్నూలు నుంచి ఓర్వకల్లు, పాణ్యం మీదుగా నంద్యాలకు కొత్తగా రైల్వే లైన్ వేస్తే ప్రయాణ సమయం తగ్గిపోనుంది. జిల్లాలోని పుణ్యక్షేత్రాలను కలిపేలా మంత్రాలయం - కర్నూలు - శ్రీశైలం కొత్త రైల్వే లైన్ ఏర్పాటు చేయాలన్న డిమాండ్ ఎన్నో ఏళ్లుగా ఉంది. అయితే బడ్జెట్‌లో వీటి ప్రస్తావన ఏ మాత్రం లేకుండా పోయింది.

కోచ్ ఫ్యాక్టరీకి శూన్యం..

కర్నూలు సమీపంలో ఏర్పాటు చేయనున్న రైల్వే కోచ్ తయారీ ఫ్యాక్టరీకి కేంద్ర బడ్జెట్‌లో కేటాయింపులు శూన్యమే. మహబూబ్‌నగర్ జిల్లా పరిధిలోని ఆలంపూర్ రోడ్డు, కర్నూలు జిల్లా పరిధిలోని ఇ.తాండ్రపాడు, పంచలింగాల పరిధిలో ఈ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. రూ.562 కోట్లతో 123 ఎకరాల్లో దాని ఏర్పాటు పనులను ప్రారంభించారు. అవసరమైన స్థాయిలో నిధులు కేటాయించకపోవడంతో ఈ రైల్వే కోచ్ ఫ్యాక్టరీ పనులు ముందుకు సాగడం లేదు.

అనుకూల సమాచారంతో ఆర్థిక గణాంకాల ప్రదర్శన

లోటు బడ్జెట్ , మిగులు బడ్జెట్ గురించి మాత్రమే ఆర్థికవేత్తలకు తెలుసు అవాస్తవ గణాంకాలతో ప్రజలను మభ్యపెట్టే ఎన్నికల బడ్జెట్ మన దేశ నూతన ఆవిష్కరణ. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం నాటికి మొత్తం ప్రభుత్వ రుణాలు 172. 50 లక్షల కోట్లు. స్థూల జాతీయోత్పత్తిలో అవి 58 శాతం. అదేవిధంగా విదేశీ రుణాలు 18 శాతం. అంటే మనదేశం రుణ-ఉచ్చులో ఇరుక్కున్నట్లు చెప్పవచ్చు. బడ్జెట్లో చెప్పిన 'అమృతకాల్'లోని పంచసూత్రాలైన స్థిరమైన అభివృద్ధి, అవస్థాపన, సమ్మిళిత అభివృద్ధి, ఆరోగ్యం , వ్యవసాయం తదితర రంగాలకు కేటాయింపులు జరిగాయి. అయితే వాస్తవికాలయిన ఆర్థిక అసమానతలు, పేదరికం, నిరుద్యోగిత, రుణగ్రస్తత, ద్రవ్యోల్బణం తదితర సమస్యలను కట్టడిచేసే ప్రయత్నం కనబడదు. రిజర్వు బ్యాంకు అఫ్ ఇండియా సర్వే ప్రకారం నెలకు రూ.10 వేల లోపు ఆదాయం పొందుతున్న వారు 50 శాతం. లక్ష పైన ఆదాయం పొందుతున్న వారు కేవలం 25 శాతం. ఆర్థికమంత్రి తమ ప్రసంగంలో ప్రజల సగటు ఆదాయం 50 శాతం పెరిగినట్లు పేర్కొనడం హాస్యాస్పదం. వేతన జీవులు ఆదయ పన్నుల స్లాబులో ఎంతో కొంత ఊరట లభిస్తుందని భావిస్తారు. ఎలాంటి ప్రస్తావన లేకుండానే సాగిపోయింది. ద్రవ్యలోటు జీడీపీలో 5.8 శాతంగా ఉండడం ఆందోళనకరం. ప్రజల వ్యయం 11 శాతం పెరిగిందని పేర్కొన్నారు. అది ప్రజల భౌతిక జీవన ప్రమాణాన్ని ఏ విధంగా ప్రభావితం చేస్తుందో తెలియదు. ఈ బడ్జెట్‌ను 'ప్రజా కేంద్రీకృత సమ్మిళిత అభివృద్ధి' సాధనకు చేసే కృషిగా పేర్కొన్నప్పటికీ ఇది ఒక అస్పష్టమయిన ఆర్థిక అంకెల గారిడి మాత్రమే.



- ఆచార్య మన్సూర్ రహమాన్, ఆర్థికవేత్త, మానవశక్తి పరిశోధన కేంద్రం, కర్నూలు

బడ్జెట్ అంతా డొల్లతనమే.. : సిపిఎం

నంద్యాల : కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ అంతా డొల్లతనమేనని సిపిఎం జిల్లా కార్యదర్శి టి.రమేష్ కుమార్, పట్టణ కార్యదర్శి నర్సింహ పేర్కొన్నారు. గురువారం స్థానిక సిపిఎం కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడారు. వారి మాటల్లో.. రూ. 47 లక్షల 66 వేల కోట్ల బడ్జెట్‌లో రూ. 30 లక్షల కోట్లు మాత్రమే ఆదాయం ఉందని చెప్పారు. అంటే మిగతాదంతా అప్పుగా చేస్తున్నామని చెప్పకనే చెప్పారు. బడ్జెట్లో 20 శాతం వడ్డీలకే పోయే పరిస్థితి ఉంది. పది సంవత్సరాల కాలంలో పేదరికం నుడడి 25 కోట్ల మందిని తగ్గించామని బడ్జెట్లో అబద్దాలు చెప్పిన మంత్రి మరోవైపు 80 కోట్ల మందికి ఫ్రీ రేషన్ అందిస్తున్నామంటే 80 కోట్ల మంది పేదలు ఈ దేశంలో ఉన్నారని చెప్పకనే చెప్పారు. రైతు భరోసా సాయం పెంచుతారని ఆశించిన రైతాంగానికి నిరాశే ఎదురయింది. 14 లక్షల కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు ఖాళీల భర్తీపై బడ్జెట్లో ప్రస్తావన లేదు. గత బడ్జెట్లో ఉపాధి హామీకి నిధులు తగ్గించి అవే నిధులు మళ్లీ ఈ బడ్జెట్లో కేటాయించి కూలీల నోట్లో మట్టి కొట్టారు. కొత్త రైళ్ల పేరుతో ప్రస్తుతం ఉన్న చార్జీలను మూడు, నాలుగింతలు పెంచి పేద, మధ్యతరగతి ప్రజలపై పెనుభారం మోపారు. పెట్రోలు, డీజీలు, వంటగ్యాస్ ధరలు తగ్గిస్తారని ఆశించిన ప్రజలకు నిరాశే ఎదురయింది. జిఎస్‌టి వసూళ్లు రూ. లక్ష 80 వేల కోట్లు ప్రతినెలా కేంద్ర ప్రభుత్వానికి వస్తున్నా సామాన్యులు వాడే వస్తువులపై జిఎస్టి స్లాబుల శాతం తగ్గించక వారిపై భారాలు అలాగే ఉంచడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం. జిఎస్టీ వసూలు పెరిగిన రాష్ట్రాలకు ఇవ్వాల్సిన నిధులు ఇవ్వకుండా మొండిచేయి చూపుతున్నారు. ఎపికి ప్రత్యేక హోదా, లోటు బడ్జెట్ నిధులు, ఆంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లో కేంద్ర ప్రభుత్వ పరిశ్రమలు, రాష్ట్రానికి ఇవ్వాల్సిన నిధులు తదితర వాటిపై తీవ్ర అన్యాయం జరుగుతోంది. జన్‌ధన్ ఖాతాలకు గతంలో మోడీ రూ. 15 లక్షలు వేస్తామని చెప్పి నేడు రుణాలుగా ఇస్తామని చెప్తున్నారు. ఈ బడ్జెట్ కార్పొరేట్‌లకు అనుకూలంగా, పేదలపై భారాలు మోపేదిగా ఉంది'.



మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి టి.రమేష్ కుమార్

మల్లన్న సన్నిధిలో నారా లోకేష్ దంపతులు

- హెలిప్యాడ్ వద్ద టిడిపి, జనసేన నాయకులు ఘన స్వాగతం

ప్రజాశక్తి - శ్రీశైలం/శ్రీశైలం ప్రాజెక్టు

శ్రీశైలం దేవస్థానంలోని స్వామి అమ్మవార్లను టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కుటుంబ సమేతంగా గురువారం దర్శించుకున్నారు. నారా లోకేష్, ఆయన భార్య బ్రాహ్మణి, కుమారుడు దేవాంశ్‌లు శ్రీశైల మల్లన్నను దర్శించుకొని విశేష పూజలు నిర్వహించారు. ముందుగా వీరు స్వామి అమ్మవార్లను దర్శించుకునేందుకు ఆలయ రాజగోపురం వద్దకు చేరుకోగానే దేవస్థానం అధికారులు, ఉభయ దేవాలయాల ప్రధాన అర్చకులు, వేద పండితులు సాంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. ముందుగా మల్లికార్జున స్వామిని, ఆ తర్వాత భ్రమరాంబ దేవిని ప్రత్యేకంగా దర్శించుకుని పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం అమ్మవారి ఆలయ ప్రాంగణంలోని వేద ఆశీర్వచనం మండపంలో వారికి వేద పండితులు ఆశీర్వచనం పలికారు. శేష వస్త్రాలను, ప్రసాదాలను ఆలయ అధికారులు అందజేశారు. వీరితోపాటు టిడిపి శ్రీశైలం నియోజకవర్గం ఇన్చార్జి బుడ్డా రాజశేఖర్ రెడ్డి దంపతులు ఉన్నారు. అంతకుముందు సుండిపెంట హెలిప్యాడ్‌లో టిడిపి శ్రీశైలం నియోజకవర్గ ఇన్చార్జి బుడ్డా రాజశేఖర రెడ్డి ఆహ్వానం మేరకు పార్టీ శ్రేణులతో పాటు జనసేన శ్రీశైల మండల నాయకులు కొట్టే సురేంద్ర ప్రసాద్, వెంకట్, నాగసాయి, సాయిల నేతృత్వంలో కార్యకర్తలు ఘనంగా సత్కరించి సాదర స్వాగతం పలికి సంపూర్ణ మద్దతు తెలిపారు. ఎన్నికల్లో విజయానికి ఉమ్మడిగా కలిసి కృషి చేస్తామన్నారు. ఇదే క్రమంలో టిడిపి, జనసేన ఉమ్మడి అభ్యర్థి బుడ్డా రాజశేఖర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించి అసెంబ్లీకి పంపుతామని హామీ ఇచ్చారు. స్వాగతం పలికిన వారిలో టిడిపి నేతలు ఎన్ఎండి ఫరూక్, భూమా అఖిలప్రియ, భూమా బ్రహ్మానందరెడ్డి, భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి, గౌరువెంకటరెడ్డి, మాండ్ర శివానందరెడ్డి, ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి, ఎవి.సుబ్బారెడ్డి, టిడిపి నాయకులు మైలా శ్రీను, సురేష్, రూపస్, మీనిగ శ్రీను పాల్గొన్నారు. శ్రీశైలానికి వచ్చిన టిడిపి నంద్యాల జిల్లా నియోజక వర్గ ఇన్‌ఛార్జులతో నారాలోకేష్ కొద్దిసేపు మాట్లాడారు. పార్టీని గెలిపించేందుకు తీసు కోవాల్సిన అంశాలపై చర్చించారు. ఆయన వారికి పలు సలహాలు, సూచనలు చేశారు.

నారా లోకేష్‌ను కలిసిన మాజీ ఎమ్మెల్యే బిసి

బనగానపల్లె : టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను శ్రీశైలంలో మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు. జిల్లా రాజకీయాలపై నారా లోకేష్‌తో మాజీ ఎమ్మెల్యే బిసి చర్చించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం మల్లికార్జున స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.



స్వాగతం పలుకుతున్న మాజీ ఎమ్మెల్యే బిసి

అప్రెంటీస్ విధానం తీవ్ర అన్యాయం

- యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు పివి ప్రసాద్ - రెండో రోజూ రిలే నిరాహార దీక్షలు

ప్రజాశక్తి - నంద్యాల

పద్నాలుగు సంవత్సరాలు పోరాడి రద్దు చేయించుకున్న అప్రెంటీస్ విధానాన్ని మళ్లీ అమలు చేస్తామని క్యాబినెట్ నిర్ణయించడం నిరుద్యోగ ఉపాధ్యాయులకు తీవ్ర అన్యాయమని యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు పివి ప్రసాద్ పేర్కొన్నారు. ఆర్థిక బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరుతూ నంద్యాల పట్టణంలోని బొమ్మల సత్రం వద్ద గురువారం రెండోరోజు నిరసన రిలే నిరాహార దీక్షలు యుటిఎఫ్ ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుధవార జరిగిన క్యాబినెట్ సమావేశంలో ఆర్థిక బకాయిలు కొంతమేరకైనా మంజూరు చేస్తారని ఆశించిన ఉద్యోగులు, ఉపాధ్యాయులకు నిరాశే మిగిలిందన్నారు. జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి మాణిక్యం శెట్టి, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి నరసింహారెడ్డి మాట్లాడుతూ ఒకవైపు పాత పెన్షన్ అమలు చేయాలని పోరాటాలు చేస్తూ ఉంటే ఇప్పుడు అప్రెంటీస్‌ను రద్దు చేయమని భవిష్యత్తులో పోరాటాలు చేయాల్సి రావడం దురదృష్టకరమని అన్నారు. జిల్లా ఆడిట్ కమిటీ సభ్యుడు విజయ్ మాట్లాడుతూ ఆర్థిక బకాయిల చెల్లింపులు రూ.22 వేల కోట్ల వరకు ఉన్నాయని, ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరవాలని, ఇలాగే నిర్లక్ష్యంగా ఉంటే భవిష్యత్తులో మరిన్ని మెరుపు పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మాణిక్యం శెట్టి, నరసింహారెడ్డి, గోపాలు, చంద్ర మోహన్, అంజన్నయ్య, రమేష్ నాయుడు, శంషాద్ బేగం, అంజనప్ప, సుమన్, మధు, పురంధర్, ట్రెజరర్ మధు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ప్రసాద్



మాట్లాడుతున్న జెసి రాహుల్ కుమార్ రెడ్డి

ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్ ప్రక్రియ వేగవంతం

- జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి

ప్రజాశక్తి - నంద్యాల రూరల్ : రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పేదల ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్ కార్యక్రమం వేగవంతం చేయాలని జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి తెలిపారు. గురువారం నంద్యాల మండలం చాపిరేవుల గ్రామం సచివాలయంలో ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్ పని తీరుపై జాయింట్ కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ నవరత్నాలు-పేదలందరికీ ఇళ్లు కార్యక్రమంలో పంపిణీ చేసిన ఇళ్ల స్థలాలను లబ్దిదారుల పేరు మీద రిజిస్ట్రేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. రిజిస్ట్రేషన్ చేయడంతో పాటు కన్వేయన్స్ డీడ్స్ కూడా ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. రిజిస్ట్రేషన్ చేసి ఇచ్చిన ఆస్తిపై 10 సంవత్సరాల తర్వాత సంపూర్ణ శాశ్వత హక్కులు వస్తాయన్నారు. జెసి వెంట సబ్ రిజిస్ట్రార్ సునంద, నంద్యాల తాసిల్దార్ శ్రీనివాసులు, రెవెన్యూ సిబ్బంది తదితరులు ఉన్నారు. అనంతరం జాయింట్ కలెక్టర్ నంద్యాల పట్టణంలోని సాదిక్ నగర్‌లో 21వ వార్డ్‌లో నిత్యవసర సరుకులు పంపిణీ చేసే యండియు వాహనాన్ని ఆకస్మికంగా తనిఖీ చేస్తూ డిఎస్, ఎఎస్‌లకు పలు ఆదేశాలు జారీ చేశారు.

మహానందీశుని సేవలో పత్తికొండ ఎమ్మెల్యే

ప్రజాశక్తి - మహానంది : మహానంది పుణ్యక్షేత్రంలోని స్వామి అమ్మవార్లను పత్తికొండ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి గురువారం దర్శించుకున్నారు. ఆలయానికి వచ్చిన ఎమ్మెల్యేకు ఆలయ ఈవో చంద్రశేఖర్ రెడ్డి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం శ్రీకామేశ్వరీ దేవి సహిత మహానందీశ్వర స్వామివార్లకు ఎమ్మెల్యే ప్రత్యేక అభిషేకం, కుంకుమార్చన పూజలు నిర్వహించారు. అనంతరం కళ్యాణ మండపంలో ఎమ్మెల్యేను వేదపండితుల ఆశీర్వచనం మధ్య ఈఓ సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ ఏఈఓ మధు, టెంపుల్ ఇన్స్పెక్టర్ రంగన్న, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యేకు స్వాగతం పలుకుతున్న ఇఒ తదితరులు

విద్యార్థులు కష్టపడి ఇష్టంగా చదవాలి

- న్యూక్లియర్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఎస్.మురళీధర్ రెడ్డి - ఘనంగా కళాశాల వార్షికోత్సవం

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

విద్యార్థులు కష్టపడి చదవాలని, మంచి మార్కులు సాధించి కళాశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని న్యూక్లియర్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఎస్.మురళీధర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం స్థానిక పద్మావతి నగర్‌లో న్యూక్లియర్ జూనియర్ కళాశాల వార్షికోత్సవాన్ని డివైఆర్ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జెఇఇ అడ్వాన్స్ 2023లో ఎం.సతీశ్వర్ యాదవ్ ఐఐటి హైదరాబాద్‌లో, గాయత్రి కర్నూల్ ఐఐటిలో, నీట్ 2023లో కె.శృతి స్విమ్స్, తిరుపతిలో ఎంబిబిఎస్ సాధించారని గుర్తు చేశారు. ఫలితాలలో జిల్లాలో అత్యుత్తమ మార్కులు సాధించిన ఎంపిసి విద్యార్థులు నాగ శ్వేతా, దీపక్, సాయిమని భవ్య, సిఇసిలో హీనా, బైపిసిలో ఇమ్రానలను, మిగతా టాపర్స్‌ని అభినందించారు. కళాశాల డైరెక్టర్ ఎన్‌వి.వాసుదేవ రెడ్డి విద్యార్థుల భవిష్యత్తు ఉజ్వలంగా ఉండాలని ఆకాంక్షించారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ జి.శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఈ వార్షికోత్సవ వేడుక నిర్వహణ చాలా మంచి సంప్రదాయమని అన్నారు. ఎం.శ్రీనివాసుల రెడ్డి మాట్లాడుతూ రాబోయే విద్యా సంవత్సరంలో గత ఫలితాల కంటే అత్యధిక స్థాయిలో ఫలితాలు ఉంటాయని, విద్యార్థులు కూడా చక్కటి ప్రణాళికతో కష్టపడుతున్నారని ప్రశంసించారు. ఈ సందర్భంగా ప్రముఖ తెలుగు కవి, కవిచక్ర బిరుదాంకితుడు కొప్పుల ప్రసాద్ నూతన పుస్తకం 'శూన్యపు మనసులో చిగుళ్ళు'ను ఆవిష్కరించి ఆయనను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాల సంబరాలు అలరించాయి.



ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థినిని మెమొంటోతో అభినందిస్తున్న కళాశాల ప్రిన్సిపల్ ఎస్.మురళీధర్ రెడ్డి



'శూన్యపు మనసులో చిగుళ్ళు' పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ప్రిన్సిపల్

గెలుపోటములను సమానంగా భావించాలి

- వైసిపి యువ నాయకులు కాటసాని ఓబుల్ రెడ్డి

ప్రజాశక్తి - బనగానపల్లె

క్రీడాకారులు గెలుపోటములను సమానంగా భావించాలని వైసిపి యువ నాయకులు కాటసాని ఓబుల్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో కాటసాని నాగార్జున రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సీజన్-2 క్రికెట్ గ్రేస్‌బాల్ నియోజకవర్గ స్థాయి పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ అన్న స్వర్గీయ కాటసాని నాగార్జున రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. క్రీడా పోటీలను కూడా చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. నియోజకవర్గ స్థాయి క్రికెట్ పోటీలను యువ క్రీడాకారులు, యువత సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో షేక్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ అబ్దుల్ ఖైర్, వైసిపి మైనారిటీ సెల్ రాష్ట్ర కార్యదర్శి అత్తార్ జాహిద్ హుస్సేన్, నాయకులు అబ్దుల్ ఫైజ్, యువజన విభాగం జిల్లా ఉపాధ్యక్షుడు అంబటి రవికుమార్ రెడ్డి, పాపిరెడ్డి సుదర్శన్ రెడ్డి, కోనేటి దుర్గా, అత్తార్ అఖిల్ హుస్సేన్, నీలి శివకష్ణ,ఆస్థాన ఖమర్ అబ్బాస్, కూరగాయల రెహ్మాన్, హసన్, జైను, కాటసాని ఓబుల్ రెడ్డి యూత్ సభ్యులు, క్రీడాకారులు పాల్గొన్నారు.



క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న వైసిపి యువ నాయకులు కాటసాని ఓబుల్ రెడ్డి

వృత్తి విద్య కోర్సుల పట్ల ఆసక్తి పెంచుకోవాలి

ప్రజాశక్తి - అవుకు : విద్యార్థినీ విద్యార్థులు వృత్తి విద్యా కోర్సుల పట్ల ఆసక్తి పెంపొందించుకోవాలని ఏపీ ఎంఎస్ స్కూల్ ప్రిన్సిపల్ ఎస్ ఎనీమా అన్నారు. గురువారం అవుకు పట్టణంలో ఉన్న విద్యుత్ సబ్‌స్టేషన్ కార్యాలయాన్ని వృత్తి విద్య ఎలక్ట్రానిక్స్ ఉపాధ్యాయుడు నరేంద్ర ఆధ్వర్యంలో విద్యార్థినీ విద్యార్థులు సందర్శించారు. ఇండస్ట్రియల్ విజిట్‌లో భాగంగా విద్యుత్ సబ్‌స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. విద్యుత్ ఏఈ పకీరయ్య విద్యుత్ సరఫరా విషయాలను వివరించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ మునీంద్ర, ఐటీ ఉపాధ్యాయుడు హుస్సేన్ వలి, ఇంగ్లీష్ ఉపాధ్యాయుడు మున్నా పాల్గొన్నారు.

అట్టహాసంగా ఆర్యవైశ్య సంఘం కమిటీ ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

నంద్యాల పట్టణంలోని సౌజన్య ఫంక్షన్ హాల్‌లో ఆర్య వైశ్య సంఘం జిల్లా కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ హాజరై మాట్లాడారు. ఆర్యవైశ్యులఅభ్యున్నతికి ప్రభుత్వాలు కృషి చేయడం లేదన్నారు. ప్రభుత్వం వైశ్య కార్పొరేషన్‌కు ఇస్తామన్న నిధులు ఇప్పటికైన మంజూరు చేయాలన్నారు ప్రతి పట్టణంలో కన్వెన్షన్ హాళ్లు ఉన్నాయని నంద్యాలలో కూడా కట్టాలని సూచించారు. ఎపి, తెలంగాణ ఆర్య వైశ్య సంఘం భవనాల ఏర్పాటుకు రూ. 2 కోట్లు ఇస్తానని ఇచ్చారు. ఆర్యవైశ్యులకు 5 నుండి 8 అసెంబ్లీ సీట్లు, 2 ఎంపీ సీట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎన్నికల శంఖరావం పూరించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. అనంతరం ఆర్యవైశ్య సంఘం నాయకులతో టీజీ వెంకటేష్ ప్రమాణ స్వీకారం చేయించారు.



మాట్లాడుతున్న టీజీ వెంకటేష్

నేడు నూతన కలెక్టర్ డాక్టర్ కె.శ్రీనివాసులు బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్ : నంద్యాల జిల్లా నూతన కలెక్టర్ డాక్టర్ కె.శ్రీనివాసులు నేడు శుక్రవార బాధ్యతలు చేపట్టనున్నారు. ప్రకాశం జిల్లా జిల్లా జాయింట్ కలెక్టర్‌గా పని చేస్తున్న శ్రీనివాసులు బదిలీపై నంద్యాల కలెక్టర్‌గా వచ్చారు.

డిఆర్‌ఒ బి.పుల్లయ్య బదిలీ

- నూతన డిఆర్‌ఒగా పద్మజ



ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్ : నంద్యాల జిల్లా రెవిన్యూ అధికారి బి.పుల్లయ్య చిత్తూరు జిల్లాకు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో పద్మజను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సాధారణ ఎన్నికల నేపథ్యంలో ఒకే జిల్లాలో మూడు సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న కలెక్టర్‌లను, పోలీస్ అధికారులను, రెవిన్యూ అధికారులకు బదిలీల పక్రియకు శ్రీకారం చుట్టారు. అందులో భాగంగా జిల్లా కలెక్టర్‌ను, తహసీల్దార్‌లను, జిల్లా రెవిన్యూ అధికారి, నంద్యాల డివిజనల్ రెవిన్యూ అధికారిని శ్రీనివాస్‌ను బదిలీ చేస్తూ బుధవారం ఉత్తర్వులను ప్రభుత్వం జారీ చేసింది. వీరి స్థానంలో కడప స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆర్‌డిడి పద్మజను నంద్యాల డిఆర్‌ఒగా నియమించారు. అలాగే కడప జిల్లాలో పని చేస్తున్న మల్లికార్జున రెడ్డిని నంద్యాల ఆర్‌డిఒగా నియమించారు. రెండు మూడు రోజుల్లో వీరిరువులు బాధ్యతలు చేపట్టనున్నారు.

క్రీడలలో 'ఆదర్శ' విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ : ఆడుదాం-ఆంధ్ర క్రీడా పోటీలలో తమ విద్యార్థినీలు ఉత్తమ ప్రతిభ కనబరిచి ద్వితీయ స్థానం సాధించారని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఇష్రత్ బేగం తెలిపారు. గురువారం ఆమె మాట్లాడుతూ జనవరి 29న నియోజకవర్గ స్థాయి బ్యాడ్మింటన్ క్రీడలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదివే లిఖిత, శ్రీలత ద్వితీయ స్థానం సాధించడంతో పాటు ట్రోఫీ , మెడల్స్ తో పాటు రూ. 10 వేలు నగదును రాష్ట్ర పర్యాటక, యువజన శాఖ మంత్రి ఆర్కే రోజా చేతుల మీదుగా తీసుకున్నారని తెలిపారు. విజయం సాధించిన విద్యార్థినులను అభినందించి మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు షాబుద్దీన్, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థినులను అభినందిస్తున్న ప్రిన్సిపల్


ల్యాబ్‌ను పరిశీలిస్తున్న డీఈవో సుధాకర్ రెడ్డి

వందశాతం ఉత్తీర్ణతే లక్ష్యం : డిఇఒ

ప్రజాశక్తి - చాగలమర్రి

పదవ తరగతి పరీక్షల్లో వంద ఉత్తీర్ణత సాధించడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు సుధాకర్ రెడ్డి తెలిపారు. గురువారం స్థానిక జిల్లా పరిషత్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి అటల్ టింకర్ ల్యాబ్‌ను పరిశీలిం చారు. ల్యాబ్ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సంబంధిత ఉపాధ్యాయు లను ఆదేశించారు. విద్యార్థులకు డిజిటల్ బోధన కొనసాగించాలని సూచించారు. మండలంలోని మద్దూరు, పెద్ద భోజనం పాఠశాలల్లో ఆయా హెచ్‌ఎంలు డిజిటల్ బోర్డులను త్వరగా డిజిటల్ బోట్లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. జిల్లాలో 24,223 మంది విద్యార్థులు పది పరీక్షలకు హాజరవుతున్నారని వారికోసం 133 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. 10 పరీక్షలను పగడ్బందీగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్టు ఆయన వివరించారు. ఎంఈఓలు అనురాధ, నెహమతుల్లా, సీనియర్ ఉపాధ్యాయులు శివశంకర్, మహబూబ్ బాషా, సీఆర్పీలు అమీర్ ఖాన్ ఖాసీం పాల్గొన్నారు.

6న టెన్త్ టాలెంట్ టెస్ట్ : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి - ఆత్మకూర్

ఆత్మకూర్ పట్టణంలోని ఫిబ్రవరి 6వ తేదీన భారత విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో స్థానిక శ్రీ థెరిసా, శ్రీ ఆదిత్య జూనియర్ కళాశాల సెంటర్లో జరిగే టెన్త్ టాలెంట్ టెస్ట్‌ను జయప్రదం చేయాలని నంద్యాల జిల్లా వైస్ ప్రెసిడెంట్ కే దినేష్ కుమార్ ఆత్మకూర్ టౌన్ ప్రెసిడెంట్ పి. ప్రేమ్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆత్మకూరు పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో చదువు తున్నటువంటి విద్యార్థిని విద్యార్థులకు 2024 మార్చిలో జరిగే పదవ తరగతి పబ్లిక్ పరీక్షలపై అవగాహన కల్పించేందుకు వారిలో ఉన్న భయాన్ని పోగొట్టేందుకు ప్రజ్ఞ వికాస పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. విద్యార్థులలోని భయాన్ని పోగొట్టి మనో ధైర్యాన్ని నింపేందుకే టెస్ట్ నిర్వహిస్తున్నామని వారు అన్నారు. ఈ అవకాశాన్ని ఆత్మకూరు పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేటు పదవ తరగతి విద్యార్థులు అందరూ ఉపయోగించుకోవాలన్నారు. సమాచారం కొరకు 6303261839 నంబర్‌ను సంప్రదించాలన్నారు. ఆత్మకూరు ఎస్ఎఫ్ఐ పట్టణ నాయకులు గంగాధర్, లింగేష్, సాయి, ప్రతాప్, దిలీప్, శివమణి తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు దినేష్

'అప్రెంటిస్'తో మరో ఉద్యమం : ఎస్‌టియు


మాట్లాడుతున్న మస్తాన్ బాష

ప్రజాశక్తి - చాగలమర్రి

అప్రెంటిస్ విధానాన్ని పునః ప్రవేశం చేసి ప్రభుత్వం మరో ఉద్యమానికి తెరలేపుతుందని ఎస్‌టియు మండల అధ్యక్షుడు మస్తాన్ బాష తెలిపారు. స్థానిక ఎస్టియు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 1994 డిఎస్‌సి నుండి 2008 వరకు టీచర్లకు 2 ఏళ్ళ అప్రెంటిషిప్‌పై నియా మకాలు జరిగాయన్నారు. 2012 నుండి టీచర్లకు ఈ విధానాన్ని ఎత్తివేసి రెగ్యులర్ స్కేల్‌పై నియామకాలు జరుగుతున్నాయన్నారు. అంతమైపోయిన అప్రెంటీస్ విధా నాన్ని మరల టీచర్లకు రెండేళ్ళ అప్రెంటిస్‌పై నియామకాలు జరపడం అన్యాయం అన్నారు. సమావేశంలో ఎస్‌టియు కార్యదర్శి సుబ్బారావు, కోశాధికారి మాబు హుస్సే న్, నాయకులు శివశంకర్,సురేషప్ప,అంబటి రాజశేఖర్, నారాయణరెడ్డి, ప్రసాద్, శ్రీనివాసులు,స్వామి రెడ్డి,ప్రసాద్, పుట్టాలయ్య,సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎంఇఒకు ఇండియన్ గ్లోబల్ ఉపాధ్యాయులు సన్మానం


సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

ఆళ్లగడ్డ మండల విద్యాశాఖ అధికారిని శోభా వివేకవతి ఇటీవల నంద్యాల జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా కమేన్డిషన్ సర్టిఫికెట్ తీసుకున్న సంద ర్భంగా సన్మానించారు. స్థానిక ఎంఈఓ కార్యాలయంలో ఇండియన్ గ్లోబల్ స్కూల్ ప్రిన్సిపల్ దస్తగిరి బాష కరస్పాండెంట్స్ వెంకటేశ్వర్ రెడ్డి, ప్రసాద్ రెడ్డిలు శాలువా కప్పి పూలమాల వేసి ఘనంగా సన్మానించారు.

గాలికుంటు వ్యాధి నివారణ వ్యాక్సిన్ 90 శాతం పూర్తి

ప్రజాశక్తి - రుద్రవరం



ఆలమూరు పశు వైద్య శాల పరిధిలో గల గ్రామాలలో ఉన్న పశువులకు 90 శాతం గాలికుంటు వ్యాధినివారణకు మందులను వేయడం జరిగిందని పశు వైద్యాధికారిని నాగ ప్రసన్న తెలిపారు. గురువారం స్థానిక ఆరోగ్య కేంద్రంలో ఆమె మాట్లాడుతూ గాలికుంటు నివారణకై నాలుగు నెలలు పైబడిన తెల్లజాతి, నల్లజాతి పశువులకు వ్యాక్సిన్ వేయడం జరిగిందన్నారు. ఆలమూరు పశు వైద్యశాల పరిధిలో 8600 పశు వులకు గాను 7500 పశువులకు గాలి కుంటు టీకాలను వేయడం జరిగిందని ఆమె తెలిపారు. ఇంకా ఎవరైనా గాలికుంటు నివారణ మందులను వేయి ంచుకోలేని పాడి రైతులు టీకాలను వేయించుకోవలసినదిగా ఆమె సూచించారు.

విద్య, వైద్యానికి ప్రభుత్వం పెద్దపీట

- పాఠశాల, ప్రభుత్వ వైద్యశాలను సందర్శించిన డాక్టర్ ధారా సుధీర్

ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్

వైసీపీ ప్రభుత్వం దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా విద్య వైద్యానికి అత్యధిక బడ్జెట్‌ను కేటాయించి విద్యారంగంలో విప్లవాత్మకమైన మార్పులు తెచ్చిందని నంది కొట్కూరు వైసిపి ఇన్చార్జ్ డాక్టర్ ధారా సుధీర్ అన్నారు. గురువారం నందికొట్కూరు పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలను, మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి కలిసి సందర్శించి అక్కడి వసతులను తనిఖీ చేసి, డాక్టర్లతో రోగులకు అందుతున్న సేవలపై ఆరా తీశారు. అక్కడ ఉన్న మందులు ల్యాబ్ తదితర వాటిని పరిశీలించి ఏమైనా సమస్యలు ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. అనంతరం గర్భిణులతో మాట్లాడుతూ డిశ్చార్జ్ అయిన తర్వాత పౌష్టిక ఆహారం తీసుకొని రక్తహీనతకు గురికాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచనలు చేశారు. అనంతరం బాలికొన్నత పాఠశాలను సందర్శించి డిజిటల్ క్లాస్ బోధన విధానాన్ని పరిశీలించారు. జగనన్న విద్యా కానుక కిట్లు, బుక్స్ బ్యాగ్, షఉస్, అందయా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఎక్కడ లేనివిధంగా ఆంగ్ల బోధ విద్యను అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగనన్న అని తెలిపారు. ప్రతి పేద


పాఠశాలను సందర్శించిన డాక్టర్ దార సుధీర్

విద్యార్థికి కార్పొరేట్ విద్యకు ధీటుగా ఇంగ్లీష్ మీడియం విద్యను అందించేందుకు ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. అంతేకాకుండా ప్రభుత్వం ఇతర దేశాలలో ఉన్నత చదువును అభ్యసించేందుకు కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ నంది జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ బద్దుల శ్రీకాంత్, కౌన్సిలర్ లాల్ ప్రసాద్, పట్టణ యూత్ ప్రెసిడెంట్ లడ్డు, విద్య కమిటీ చైర్మన్ చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధే ధ్యేయం : ఎంపిపి


మాట్లాడుతున్న ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి

ప్రజాశక్తి - బేతంచెర్ల

పట్టణం, గ్రామాలలోని ప్రజలకు విద్యా, వైద్యం,అన్ని విధాలుగా అభివృద్ధి సౌకర్యాలు కల్పించడంలో జగనన్న ప్రభుత్వమేనని బేతంచెర్ల మండలం ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి అన్నారు. గురువారం నాడు బేతంచెర్ల మండలంలో హుసేనాపురం గ్రామంలో అంగన్వాడి కేంద్రం, త్రాగునీటి ఓవర్ హెడ్ ట్యాంక్, తవిసి కొండ గ్రామంలో తాగునీటి ఓవర్ హెడ్ ట్యాంకు, గూటిపల్లి గ్రామంలో సచివాలయము, రైతు భరోసా కేంద్రం, కొత్తపల్లి గ్రామంలో ఆరోగ్య ఉపకేంద్రం, రైతు భరోసా కేంద్రం, పాలసీతల కేంద్రం పలు కార్యాలయాల ప్రారంభోత్సవాలను ఎంపీపీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య వైద్యులు ఆలిం బాష, ఎంపీటీసీ మునేశ్వర్ రెడ్డి,కోడే వెంకటేశ్వర్లు, వెంకటేశ్వర్ రెడ్డి, రామానాయుడు, ఆంజనేయులు, శ్రీనివాసరెడ్డి, ఎద్దులన్న, మురళీకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

నారాలోకేష్‌కు ధర్మవరం సుబ్బారెడ్డి ఘన స్వాగతం

ప్రజాశక్తి- డోన్



శ్రీశైలానికి వచ్చిన టిడిపి జాతీయ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌కు డిటిపి డోన్ టిడిపి నియోజకవర్గ అభ్యర్థి ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి ఘనంగా స్వాగతం పలికారు. గురువారం శ్రీశైలంలో లోకేష్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. శ్రీశైలానికి వచ్చిన టిడిపి నంద్యాల జిల్లా నియోజకవర్గ ఇన్‌ఛార్జులతో, కర్నూలు జిల్లా నాయకులతో నారాలోకేష్ కొద్దిసేపు మాట్లాడారు. పార్టీని గెలిపించేందుకు తీసుకోవల్సిన అంశాలను చర్చించారు. సలహాలు, సూచనలుచేశారు. అందరు కలిసి కట్టుగా పని చేసి టిడిపిని అధికారంలోకి తేవాలని అన్నారు.

రహదారి భద్రత జీవితానికి రక్ష

- మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్

ప్రజాశక్తి - ఆత్మకూర్


సదస్సులో మాట్లాడుతున్న మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ రెడ్డి

రహదారి భద్రత జీవితానికి రక్షణ అని ఆత్మకూరు ఎంవిఐ సత్యనారాయణ రెడ్డి అన్నారు. గురువారం నాడు జాతీయ రహదారి భద్రత వారోత్సవాలను పురస్క రించుకుని ఆత్మకూరు పట్టణంలోని రవాణాశాఖ కార్యాలయంలో గురువారం స్కూల్ బస్సు డ్రైవర్లకు, ప్రైవేటు స్కూల్ నిర్వాహకులకు అవగాహన కార్యక్రమం నిర్వహి ంచారు. స్కూల్ బస్సు డ్రైవర్లు రోడ్డు భద్రత విషయంలో నిర్లక్ష్యం ఉండకూడదన్నారు. నిత్యం డ్యూటీ ఎక్కే ముందు బస్సు కండీషన్‌ను పరీక్షించుకోవాలని సూచించారు. పిల్లలను బస్సు ఎక్కించే సమయంలో తగిన జాగ్రత్తలు పాటించాలని, సురక్షితంగా గమ్యానికి చేర్చాలన్నారు. నిబంధనలను ఉల్లంఘించి వాహనం నడిపితే కేసులు తప్పవన్నారు. ముఖ్యంగా పాఠశాల యజమానులు డ్రైవింగ్ లైసెన్స్‌లు లేనివారికి వాహనం ఇవ్వొద్దని పదేపదే సూచించారు. నిబంధనలు అతిక్రమిస్తే ఆపై జరిగే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని ఆయన హెచ్చరించారు.

తక్కువ ఫీజుతో వైద్య సేవలందిస్తా : చైర్మన్

ప్రజాశక్తి - ఆత్మకూర్

ఆత్మకూరు ప్రజలకు తక్కువ ఫీజుతో వైద్య సేవలు అందిస్తానని మున్సిపాలిటీ చైర్మన్ డాక్టర్ ఆసియా అన్నారు. గురువారం ఆమె ప్రైవేట్ క్లినిక్‌ను ప్రారంభించింది. ఈ ప్రైవేట్ వైద్యశాలను వైఎస్ఆర్సిపి నియోజకవర్గ సమన్వయకర్త శిల్పా భువనేశ్వర్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యుడు ఎంఏ రషీద్‌తో కలిసి ఆమె రిబ్బన్ కట్ చేసి వైద్యశాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఆసియా మాట్లాడుతూ ప్రజా ప్రతినిధిగా ఆత్మకూర్ మున్సిపాలిటీ అభివృద్ధి కోసం తన వంతు కృషిని కౌన్సిలర్ సహకారముతో పనిచేస్తున్నానని అన్నారు. డాక్టర్‌గా తన వృత్తిని కొనసాగించేందుకు ఆత్మకూర్ ప్రాంతపులో ఉన్న పేద ప్రజలకు అతి తక్కువ ఫీజుతో వైద్య సేవలు అందించాలని నిర్ణయం తీసుకుని ప్రైవేట్ వైద్యశాలను ప్రారంభిస్తున్నామని ఆమె తెలిపారు. ఈ ప్రైవేట్ క్లినిక్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి కౌన్సిలర్లు విజయ్ చౌదరి, రాజగోపాల్, రంగస్వామి, ప్రకాష్ రావుతో పాటు మున్సిపాలిటీలోని పలువురు కౌన్సిలర్లు పలువురు ప్రముఖులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.


వైద్యశాలను ప్రారంభిస్తున్న డాక్టర్ ఆసియా, భువనేశ్వర్ రెడ్డి, ఎం ఏ రషీద్

వైసిపి పాలనకు రోజులు దగ్గర పడ్డాయి

- జయసూర్య

ప్రజాశక్తి - కొత్తపల్లి

వైసీపీ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని రాష్ట్ర ఎస్సీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ గిత్త జయ సూర్య తెలిపారు. గురువారం కొత్తపల్లి మండలంలోని శివపురం గ్రామ శివారులో వెలసిన కొలను భారతీ క్షేత్రాన్ని దర్శించుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అలాగే శివపురం చెంచుగూడెంలో టిడిపి మండల కన్వీనర్ నారపురెడ్డి ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ కార్యక్రమంలో భాగంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ వైయస్సార్ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని త్వరలో టిడిపి ప్రభుత్వం వస్తుందన్నారు. వైసీపీ ప్రభుత్వంలో అరాచకాలు తప్ప అభివృద్ధి శూన్యం అన్నారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వ అరాచకాలను గమనించి ప్రభుత్వానికి త్వరలో గుణపాఠం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. నియోజకవర్గంలో టిడిపి హాయంలో చేసిన అభివృద్ధి తప్ప ప్రస్తుతం అభివృద్ధి ఎక్కడ జరగలేదన్నారు. ఈ కార్యక్రమంలో ,మాండ్ర సురేంద్రనాథ్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ లింగస్వామి గౌడ్, చెంచుగూడెం కురుమన్న,రామసుబ్బయ్య యాదవ్,చంద్రగౌడ్, చిన్నయ్య గౌడ్,నాగార్జున గౌడ్,జిలాన్ బాష,చాంద్ బాష,కైప అంబయ్య,బోయ లింగన్న,బోయ రాజు,బోయ రామలింగ నాయుడు,భరత్, షఫీవుళ్ళ, మంగలి లక్ష్మయ్య,పరమేశ్వర రెడ్డి,శీలం లింగన్న,వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.


చెంచు మహిళకు టిడిపి మేనిఫెస్టోను చూపిస్తున్న నాయకరులు

అంగన్వాడీల విజయోత్సవ సభ

ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్

నందికొట్కూరు పట్టణంలోని బ్రహ్మం గారి మఠం ఫంక్షన్ హాల్‌లో పగిడ్యాల సెక్టార్ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్ సాజిద అధ్యక్షతన అంగన్వాడి విజయోత్సవ సభను గురువారం జరుపుకున్నారు. ఈ సందర్భంగా అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ నందికొట్కూరు ప్రాజెక్టు గౌరవ అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, అంగన్వాడి యూనియన్ నాయకురాలు రాములమ్మ, కుర్షిద్ మాట్లాడుతూ అంగన్వాడీలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా1 లక్ష 5 వెల మంది అంగన్వాడీలపై ప్రభుత్వం ఏస్మా ప్రయోగించిన, సోకాజ్ నోటీస్ లు ఇచ్చిన, టర్మినేషన్ ఆర్డర్స్ ఇచ్చినా అదరకుండా బెదరకుండా మెరుగైన ఒప్పందాలు సాధించామని అన్నారు. ఇటువంటి పరిస్థితులలో అంగన్వాడీలు అలుపెరుగని పోరాటం చేసి మెరుగైన ఫలితాలు సాధించుకోవడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాగమణి, ప్రభావతి, నారాయణమ్మ, వరలక్ష్మి, శ్యామల తదితరులు పాల్గొన్నారు.


విజయ సంకేతం చూపుతున్న అంగన్వాడి లు

మరుగుదొడ్ల సమస్యలను పరిష్కరించండి : సిపిఎం

ప్రజాశక్తి - నంద్యాల

నంద్యాల పట్టణంలోని 42వ వార్డులో సామూహిక మరుగుదొడ్లు పని చేయక అక్కడి పేద మహిళలు ఇబ్బందులు పడుతున్నా అధికార పార్టీ నాయకులు, అధికారులు పట్టించుకోవడం లేదని, వెంటనే పరిష్కరించాలని సిపిఎం నాయకులు గురువారం కమిషనర్ అంకిరెడ్డిని కలిసి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి పుల్లా నరసింహులు మాట్లాడుతూ బయటిపేట మరుగుదొడ్లు మూడు నెలల నుంచి నీళ్ల రాక కొళాయిలు విరిగిపోయి తలుపులు పనిచేయక మహిళలు అనేక రకాల ఇబ్బందులు పడుతుంటే అధికారులు గానీ ఆ వార్డ్ కౌన్సిలర్లు గాని పట్టించుకోకపోవడం బాధాకరం అన్నారు. బయట పేట, పెద్ద బండ, చాకలిపేట, తెలుగు పేట నుండి 500 కుటుంబాలు మరుగుదొడ్లను ఉపయోగించుకుంటున్నారని, తక్షణమే బయటపెట మరుగుదొడ్లను రిపేరు చేయించాలని కోరారు. సమస్య పరిష్కారం కాకపోతే మున్సిపల్ ఆఫీస్ ముందు సమస్య పరిష్కారం అయ్యేంతవరకు అక్కడే కూర్చుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శివ ,మహిళా నాయకురాలు భాను, విజయ, తిరుపాలమ్మ ,వెంకటరంగమ్మ ,నారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు.


ఇంచార్జి కమిషనర్‌కు వినతిపత్రం అందచేస్తున్న నాయకులు

' ఉపాధి' కల్పించి వలసలు నివారించాలి : సిపిఎం

ప్రజాశక్తి - ఆత్మకూర్


మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు వి ఏసురత్నం

మండలంలో జాతీయ గ్రామీణ ఉపాధి పని కల్పించి, వలసలు నివారించాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు యేసు రత్నం, మండల కార్యదర్శి నరసింహ నాయక్‌లు డిమాండ్ చేశారు. పట్టణంలోని సుదర్శన వర్మ భవనంలో సిపిఎం మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో అరకొర వర్షాలతో పంటలు వేసుకొని రైతులు నష్టాలతో ఉన్నారన్నారు. వ్యవసాయ కూలీలకు పనులు లేక, ఇతర జిల్లాలకు కూలీలు వలస వెళ్లి ప్రమాదాలకు గురి అవుతున్నారని, అన్ని గ్రామాల్లో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనుల ద్వారా కూలీలకు ఉపాధి కల్పించి వలసలు నివారించాలని కోరారు. ఉపాధి కూలీల పెండింగ్ బిల్లులు వెంటనే ఇవ్వాలని, రూ. 200 కోట్ల బడ్జెట్ కేటాయించి ఉపాధి కూలీలకు 200 పని దినాలు రూ.600 కూలీ ఇవ్వాలని, పని సమయంలో రెండు ఫోటోలను రద్దు చేయాలన్నారు. హౌసింగ్‌కు ఉపాధి ద్వారా ఇచ్చే బిల్లులు వెంటనే ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు. పి సుధాకర్, సి వెంకటేశ్వర్లు, మా భాష, శివమ్మ పాల్గొన్నారు.

జెసిబితో లేఅవుట్స్ తొలగిస్తున్న దృశ్యం



అక్రమ లే అవుట్స్ తొలగింపు

ప్రజాశక్తి - పాములపాడు

పాములపాడు మండల కేంద్రంలోని సర్వే నంబర్ 191/బి,191/సి, 191/1ఎ, 191/1బి లలో వేసిన అక్రమ లేఅవుట్స్ తొలగించినట్లు ఈఓఆర్‌డి శ్రీనివాసులు నాయుడు తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ అక్రమ లే అవుట్‌లపై పాములపాడు గ్రామానికి చెందిన మచ్చ వెంకటేశ్వర్లు స్పందనలో ఫిర్యాదు చేయడం జరిగిందని ఈ విషయంపై ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వెంచర్లు వేస్తున్న యజమానులకు నోటీసులు ఇవ్వడం జరిగిందన్నారు. వారు స్పందించకపోవడంపై లేఅవుట్లను తొలగించడం జరిగిందన్నారు.

మున్సిపల్ కమిషనర్ బదిలీ

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

నంద్యాల మున్సిపల్ కమిషనర్ సి రవిచంద్ర రెడ్డి బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో సిడిఎంఎలో మీటింగ్‌లో ఉన్న నిరంజన్ రెడ్డి నంద్యాల కమిషనర్‌గా నియమిస్తూ మున్సిపల్ పరిపాలన శాఖ ఇతరులు జారీ చేసింది. నంద్యాల కమిషనర్‌గా ఉన్న సి రవిచంద్ర రెడ్డిని డైరెక్టర్ ఆఫ్ పే అండ్ అకౌంట్ కార్యాలయంలో రిపోర్ట్ చేయాలని ఆదేశాలు వచ్చాయి. శుక్రవారం నంద్యాల మున్సిపల్ కమిషనర్‌గా నిరంజన్ రెడ్డి బాధ్యతలు స్వీకరించనున్నట్లు సమాచారం.


ఓంకారంలో వేలంపాటలు వాయిదా

ప్రజాశక్తి - బండి ఆత్మకూర్

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ఓంకార సిద్దేశ్వర స్వామి ఆలయంలో టెంకాయల అంగళ్ళు, పాదరక్షలు భద్రపరిచేందుకు, కూల్ డ్రింక్ షాపులు, ఐసు బండ్లు ఏర్పాటు చేసుకునేందుకు ప్రత్యేక వేలంపాటలు వాయిదా పడ్డాయి. గురువారం ఆలయ చైర్మన్ అన్నం విశ్వనాథరెడ్డి, ఆలయ అధికారి నాగప్రసాద్‌ల ఆధ్వర్యంలో వేలంపాటలు నిర్వహించగా 6 మంది మాత్రమే వేలంపాటల్లో పాల్గొనడంతో వాయిదా వేస్తున్నట్లు వివో నాగ ప్రసాద్ తెలిపారు. తదుపరి వేలం పాటలో నిర్వహించేది పత్రిక ముఖంగా తెలియజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది ట్రస్ట్ బోర్డు సభ్యులు పాల్గొన్నారు.

గడివేముల ఖాజీగా షేక్ అబ్దుల్ రెహమాన్ రషాది

ప్రజాశక్తి - గడివేముల



మండల ఖాజీగా అబ్దుల్ రేహమాన్ రశాదినీ మైనార్టీ వ్యవహారాల, సంక్షేమ కార్యదర్శి ప్రిన్సిపల్ సెక్రటరీ ఇంతియాజ్ ఆదేశాలు జారీ చేసినట్లు మౌలానా షేక్ అబ్దుల్ రెహమాన్ రశాదీ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన ముస్లింలు వివాహాలు జరిపించడానికి, ఏమైనా సమస్యలు ఉంటే పరిష్కరిం చుకొనుటకు, వివాహ సర్టిఫికెట్ ముస్లిం మైనార్టీ చెందిన క్యాస్ట్ సర్టిఫికెట్ గడివేముల చెందిన ఖాజీ ద్వారా అందించబడునన్నారు.